పేజీలు :12
వేల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 56 | బుధవారం 27-5-2026 | పేజీలు 12 | వేల 5/-

### వెళ్లగొట్టక ముందే

## పారిపోండి..

### బంగ్లా చొరబాటుదారులకు సువేందు వార్నింగ్



**కోల్‌కతా: మీడియా టుడే**

పశ్చిమబెంగాల్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమవలసదారులపై చర్యలను సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వారికి మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలి? దేశ వనరులను మనం ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. బంగ్లా పౌరులు స్వచ్ఛందంగా, శీఘ్రుంగా వెళ్లకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.

### మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ'

# పుస్తకావిష్కరణ కార్యక్రమం..



**ఢిల్లీ:** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్:

మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

### చొరబాట్లతో అసహజ జనాభా

## మార్పుపై కేంద్రం ఉన్నతస్థాయి కమిటీ

### అమిత్‌షా



న్యూఢిల్లీ: అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణం గా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళిని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

# పంట అవశేషాలను కాల్చొద్దు: మంత్రి తుమ్మల



హైదరాబాద్:**మీడియా టుడే** రైతులు పంట అవశేషాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం రైతుల భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం పూర్తిగా దెబ్బతింటుందని, నేలలోని పోషకాలు తగ్గిపోవడంతో యూరియా, పురుగుమందుల ప్రభావం కూడా తగ్గిపోతుందని మంత్రి తెలిపారు. అందువల్ల పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. అయినప్పటికీ పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల ఆరోపించారు. యుద్ధ ప్రభావంతో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే కేంద్రాన్ని పలుమార్లు కోరినా సరఫరా సమస్య కొనసాగుతోందన్నారు. యూరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని చెప్పారు. రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న విమర్శలు అన్యాయమని మంత్రి వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణంగా పడే వర్షాలు తగ్గే అవకాశం ఉందని మంత్రి హెచ్చరించారు. అందువల్ల రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ రైతులకు భరోసా ఇచ్చే పంటగా మారుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## సిట్ ముందు హాజరైన అభిషేక్ సింగ్, రాకేశ్‌వర్మ

**హైదరాబాద్, మే 26 మీడియా టుడే**

బీఆర్ఎస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు డ్రగ్స్ సరఫరాకు సంబంధించిన మూడు ప్రధాన మార్గాలను గుర్తించారు. ఈ వ్యవహారంలో పలువురు డ్రగ్స్ సప్లయర్లు కూడా ఉన్నారని సిట్ అధికారులు తెలిపారు. పరారీలో ఉన్న అభిషేక్ సింగ్, రాకేశ్ వర్మలను ఇటీవల సిట్ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరిద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి కొన్ని రోజుల పాటు సిట్ విచారణ నుంచి ఉపశమనం పొందారు. అనంతరం, హైకోర్టు ఆదేశాల మేరకు సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# ఈ వారంలోనే సిద్ధరామయ్య రాజీనామా

## రాజ్యసభకు పంపే అవకాశం




న్యూఢిల్లీ: కర్ణాటకలో నాయకత్వ పోరుకు తెరపడనున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు అధిష్టానం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసి కేంద్రంలో కీలక పాత్ర పోషించాల్సిందిగా కోరిందని తెలుస్తోంది. తగిన సమయం తీసుకుని నిర్ణయం చెప్పాల్సిందిగా ఆయనకు సూచించినట్టు చెబుతున్నారు. దీంతో సిద్ధరామయ్య రెండు, మూడు రోజుల్లో రాజీనామా చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే ఢిల్లీ సమావేశంలో చర్చించినట్టు కాంగ్రెస్ అధిష్టానం చెబుతున్నప్పటికీ ఈ సమావేశంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పిడిపై ప్రధానంగా చర్చ జరిగినట్టు చెబుతున్నారు. డీకే శివకుమార్‌కు అధికారాన్ని (సీఎం) బదిలీ చేసేందుకు అధిష్టానం ఏకగ్రీవంగా మద్దతు పలికిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు 6 గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సూర్జేవాలా పాల్గొన్నారు. కర్ణాటకలో జరిగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. సీఎం పదవిని సిద్ధరామయ్య చేపట్టారు. అయితే డీకే శివకుమార్‌తో రెండున్నరేళ్లు చొప్పున పదవీకాలం పంచుకునేందుకు అప్పట్లో నిర్ణయం జరిగిందని ఆయన వర్గం చెబుతోంది. ఈ వాదనను సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని, అయితే అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని తరచు చెబుతున్నారు. సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మరోసారి నాయకత్వ సమస్య తెరపైకి వచ్చింది. పార్టీ అధిష్టానం సిద్ధరామయ్య, డీకేలను న్యూఢిల్లీకి పిలవడంతో ఎట్టకేలకు సమస్య కొలిక్కి వచ్చినట్టు చెబుతున్నారు.

# స్త్రీశక్తి థీమ్‌తో మహానాడు

### సీఎం చంద్రబాబు

**అమరావతి: మీడియా టుడే**

టీడీపీ మహానాడు 2026ను ఈసారి పూర్తిగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు, గ్రామ స్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహానాడు నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. గతంలో కోవిడ్ సమయంలో కూడా డిజిటల్ పద్ధతిలో మహానాడు నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరోసారి వర్చువల్ విధానాన్నే ఎంచుకున్నామని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున వర్చువల్ రూపంలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. తెలుగువారు ఆసక్తిగా ఎదురు చూసే కార్యక్రమం మహానాడు అని, పార్టీకి అది ఒక భావోద్వేగమని సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు ద్వారా పార్టీ ప్రజలకు ఏ సందేశం ఇస్తుందో అన్న ఆసక్తి అందరిలో ఉంటుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లస్టర్ల పరిధిలో మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ ఎదుగుదలకు, కార్యకర్తలు నాయకులుగా ఎదగడానికి క్లస్టర్ విధానం ఉపయోగపడుతుందని వివరించారు. ఈసారి 'స్త్రీశక్తి' థీమ్‌తో మహానాడు నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. క్లస్టర్ల వారీగా క్షేత్రస్థాయిలో జరిగే మహానాడులో రాష్ట్రస్థాయి



నాయకులు కూడా పాల్గొంటారని సీఎం చంద్రబాబు తెలిపారు. మహానాడులో సరైన మార్గనిర్దేశం చేసుకుని వాటిని అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరిలో జవాబుదారీతనం ఉండాలని.. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు అన్ని విధాలా సాధికారత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి పునరంకితమయ్యేలా మహానాడును నిర్వహించుకుందామని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## సింగరేణిపై కాంగ్రెస్ అక్రమాలు

# మరిన్ని బయటపెడతా: హరీష్ రావు

**హైదరాబాద్, మే 26: మీడియా టుడే**

శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా? కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో – సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన



సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

# ఆఫ్రికా నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా

### దామోదర రాజనర్సింహ



హైదరాబాద్, మే 26: ఎబోలా వైరస్‌పై తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎబోలా కేసులు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎబోలా లక్షణాలు ఉన్న వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. ఎబోలాపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కట్టుదిట్టమైన స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. డీఆర్సీ, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్కానింగ్ చేస్తున్నామన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక వైద్య బృందాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో 10 పడకల ఐసోలేషన్ వార్డు ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. డాక్టర్ సునీల్ కుమార్ నోడల్ అధికారిగా నియామించినట్లు చెప్పారు. అనుమానితుల సాంపుల్స్‌ను మహారాష్ట్ర పుణేలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ పంపామన్నారు. విదేశాల నుంచి 58 మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారిలో ఎవరికీ ఎబోలా లక్షణాలు లేవని తెలిపారు. 58 మందిని 21 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో అధికారులు ఉంచారని గుర్తు చేశారు. 108 అంబులెన్స్‌లను 24 గంటలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. అన్ని ప్రభుత్వాసుపత్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ ప్రోటోకాల్స్ కచ్చితంగా అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులను ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్య రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.

### మహిళలను సంపద సృష్టించే

## శక్తిగా తీర్చిదిద్దుతున్నాం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 26 మీడియా టుడే**



మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.

# గ్రామీణ వైద్యుడు కృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**నడిగూడెం, మే 26(మీడియా టుడే):-**
నడిగూడెం మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యుడు కందాల కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు నడిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు 25 వేల రూపాయల నగదును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ మృతుడు కృష్ణ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, బాణాల సతీష్ కుమార్,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ల నర్సిరెడ్డి,వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పందిరి వెంకటరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,కాసాని వెంకన్న,ఎలక రామిరెడ్డి,బీరవెల్లి సురేందర్ రెడ్డి, తోట శ్రీనివాస్, కత్తి విజయ్, దేవరంగుల నాగభూషణం, షేక్ మౌలానా, శ్రీరాముల శ్రీనివాస్,ఎద్దు రమేష్, బీరవల్లి సుధాకర్ రెడ్డి,మండవ నర్సయ్య, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో ఆర్డీఓ వెంకటేష్ సేవలు ప్రశంసనీయం

**మేడారం మహాజాతర విజయవంతంలో కీలక పాత్ర**

**సమర్థవంతమైన సేవలకు ఘన సత్కారం - జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా మే26(మీడియా టుడే)**
ములుగు జిల్లా అభివృద్ధిలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వెంకటేష్ సేవలు ప్రశంసనీయమని, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర విజయవంతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.ములుగు జిల్లాలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వెంకటేష్‌కు మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆర్డీఓ వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీఓ వెంకటేష్ జిల్లాలో తన విధుల కాలంలో సమర్థవంతమైన పరిపాలన అందించారని ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు, రెవెన్యూ పరిపాలన, మేడారం మహాజాతర నిర్వహణ సమయంలో సమన్వయంతో వ్యవహరించి ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని, తన పనితీరుతో సహచర అధికారుల అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. జిల్లా అభివృద్ధికి ఆయన అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. కొత్త స్థానంలో కూడా ఇదే నిబద్ధత, అంకితభావంతో పనిచేసి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు మాట్లాడుతూ ఆర్డీఓ వెంకటేష్ విధి నిర్వహణలో నియమనిబద్ధత, క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించారని తెలిపారు. రామచంద్రపూర్ భూముల రీసర్వేలో తనకంటూ ప్రత్యేక ముద్రను సంపాదించుకున్నారని, జూనియర్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. మేడారం మహాజాతరలో ప్రోటోకాల్ విధుల్లో సమర్థవంతంగా పనిచేశారని



పేర్కొన్నారు. వివిధ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు.బదిలీపై వెళ్తున్న ఆర్డీఓ వెంకటేష్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో పనిచేసిన అనుభవం తనకు ఎంతో ప్రత్యేకమని అన్నారు. జిల్లా అధికారుల సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం లభించిందని తెలిపారు. అందరి సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. జిల్లాలో పనిచేయడం ఎంతో సంతోషాన్నిచ్చిం దన్నారు. మేడారం మహాజాతరలో విధులు నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన స్థానిక మంత్రి అనసూయ సీతక్కకు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీఓలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మళ్లీ అవకాశం లభిస్తే ములుగు జిల్లాలో సేవలందించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు.అనంతరం ఆర్డీఓ వెంకటేష్‌ను జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డీఓ ప్రతాప్, జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జూనియర్ అసిస్టెంట్లు, నాలుగవ తరగతి ఉద్యోగులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన సదస్సు

**అందరి సహకారంతో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**

**జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత**

**ములుగు జిల్లా మే26(మీడియా టుడే)**
మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లాలోని ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన వివాహాలు నిర్వహించే పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులకు బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అవగాహన కార్యక్రమం బుధవారం, తేదీ 27.05.2026న ఉదయం 11 గంటలకు ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన వివిధ మతాల మత పెద్దలు, వివాహాలు నిర్వహించే వ్యక్తులు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులు తదితరులు తప్పనిసరిగా ఈ అవగాహన సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక,ఆరోగ్యపరమైన ప్రభావాలపై పూర్తి అవగాహన పొందడంతో పాటు ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.




# హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయాలి

**త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తయ్యేలా చూడాలి**

**వాహనాలు పెంచాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ధాన్యం కొనుగోళ్ళపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26**
హమాలీల సంఖ్యను పెంచి, ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సరిపడా సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, సేకరించిన ధాన్యం మిల్లులు, గోదాంలకు తరలించి అన్ లోడింగ్ వేగవంతం చేసి నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ, మిల్లుల్లో అన్ లోడింగ్ పై కలెక్టర్ ఆరా తీశారు. మిల్లుల వారీగా ఎంతవరకు ధాన్యం అన్ లోడింగ్ చేశారో వివరాలు అడిగి, హమాలీల సంఖ్య పెంచుకునేలా యజమానులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. లక్ష్యానికి మేరకు రోజూ వారీగా కొనుగోళ్ళ శాతం క్రమంగా పెరిగేలా చూడాలని ఆదేశించారు. వర్షాలు పడే అవకాశం ఉన్న దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న బస్తాలను వెంటనే మిల్లులు, గోదాములకు తరలించేలా తక్షణ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టార్పాలిన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గన్నీ బ్యాగులు, కొనుగోలు కేంద్రాల్లో చేస్తున్న ట్యాబ్ ఎంట్రీ, తదితర వివరాలు ఆరా తీశారు. కొనుగోళ్ళు పూర్తయిన కేంద్రాల నుండి హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు. రోజూ వారీగా కొనుగోళ్ళ శాతం పెంచి, సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. తూకం వేసి ఉన్న ధాన్యం బస్తాలను తరలించేందుకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు



# బాధితుడికి అండగా మంత్రి అడ్లూరి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , మే 26 (మీడియా టుడే ):**
ధర్మారం మండల కేంద్రానికి చెందిన బొమ్మగాని తిరుపతి గౌడ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి కుటుంబ పరిస్థితిని గౌడ సంఘం అధ్యక్షుడు పాలకుర్తి రాజేశం గౌడ్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి వెంటనే స్పందించారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వం తరఫున రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ (LOC) మంజూరు చేసి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. మంత్రి సహాయానికి కుటుంబ సభ్యులు, గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ పిఎంజె దోపిడీ కేసు పోలీస్ కస్టడీకి ప్రధాన నిందితుడు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26 :**
నగరంలో సంచలనం సృష్టించిన పీఎంజే దోపిడీ కేసులో కీలక నిందితుడైన సుబోద్ సింగ్ ను కరీంనగర్ పోలీసులు నేడు కస్టడీలోకి తీసుకొని ఉన్నట్లు సమాచారం . బీహార్ లోని పుర్నియా జైల్లో ఉన్న అతనిపై పిటి వారెంట్ అమలుకు అనుమతులు లభించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అతడి గ్యాంగ్ కు చెందిన ముగ్గురు అరెస్ట్ అయ్యారు . చోరీ లో వాడిన పిస్టల్ , బంగారు ఆభరణాలు తరలించిన కారు ను గుర్తించేందుకు బీహార్ , మహారాష్ట్ర , పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి గాలిస్తున్నాయి.

# మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26**
మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు.జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి వారికి వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా బాధితులకు చికిత్స, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు

**రైతులకు 394,92 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 26**
పకడ్బందీగా ధాన్యం కొనుగోలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో 2,53,804.600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 53,048 రైతుల నుంచి కొనుగోలు చేసి ,35, 688 మంది రైతులకు 394,92 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో చెల్లింపులు జరిగాయన్నారు.రైతులు ఆందోళన గురి కావద్దని , ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

**-సిఐటియు , బిఆర్టియు కార్మిక సంఘాలు**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26 :** కరీంనగర్ నగరపాలక సంస్థ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను అడిషనల్ కమిషనర్ సువార్త తన వ్యక్తిగత పనులకు ఉపయోగించుకుంటూ నగలు అపహరించారని ఆరోపిస్తూ పోలీసులచే కొట్టించారని సిఐటియు, బి ఆర్ టి యు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు . కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను తన సొంత పనులకు ఉపయోగించుకుంటూ అన్యాయంగా దొంగతనం అంటగట్టి పోలీసులచే కొట్టించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అడిషనల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను కోరారు . అలాగే బాధిత కార్మికురాలికి తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మిక నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లి కొలుపు బంతి కార్యక్రమం

**నేలకొండపల్లి మే 26 మీడియా టుడే**




నేలకొండపల్లిమండలపరిధిలోని ముజ్జుగూడెం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కొమ్మూరి నరేష్. ఇంట్లో నిర్వహించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కొలుపు బంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులువెగినాటి లక్ష్మీనర్సయ్య. పసుపులేటి ఉపేందర్.వాకా శ్రీనాద్. యల్లమద్ది లెనిన్.తదితర నాయకులు పాల్గొనిఅమ్మవారి నిదర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.

## మున్సిపల్ మహిళా కార్మికురాలు పై దాడి ఇద్దరు కానిస్టేబుల్ల పై వేటు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26 :** కరీంనగర్ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికురాలి ని దొంగతనం ఆరోపణలతో టూ టౌన్ పోలీసులు స్టేషన్లో కొట్టడం తీవ్ర సంచలమైంది. అనంతరం బాధితురాలిని బెదిరించి కొట్టలేదని వీడియో రికార్డు చేయించినా కానీ నిజం వెలుగులోకి రావడంతో సిపి గౌస్ ఆలం సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టారు . లైన్ క్రాస్ చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తూ విచారణలో తప్పు చేసినట్లు తేలడంతో ఒక కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయగా మరో మహిళా కానిస్టేబుల్ ను బదిలీ చేసినట్లు సమాచారం.

## రేవంత్ సార్ మా భూములు మాకు తిరిగి ఇవ్వండి

**- కన్నీళ్లతో వేడుకుంటున్న వాలేగాం గ్రామం బాధితులు**




**భైంసా మే 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** భైంసా మండలం వాలేగాం గ్రామంలో కొన్ని సంవత్సరాలు క్రితం అప్పుడున్న ప్రభుత్వం 40 మంది నిరుపేద కుటుంబాలకు భూములు కేటాయించింది, భూములను కొందరు అక్రమంగా కబ్జా చేసి పట్టాలు చేసుకున్నారాని బాధితులు ఆరోపణలు చేస్తున్నారు మా భూములు మాకు తిరిగి ఇవ్వాలని కోరుతూ మంగళవారం భైంసా తహసీల్దార్ అధికారికి వినతి పత్రాలు అందచేశారు. అనంతరం కొందరు బాధితులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన భూములు సర్వే నంబర్ లు 121,131, అక్రమంగా కబ్జా చేసి దానిపై రైతు బంధు, పంట రుణాలు తీసుకుంటున్నారని అన్నారు. ఎన్నో సార్లు తహసీల్దార్ ఆర్డీవో ప్రజా వాణి లో ఫిర్యాదు కు చేసిన గానీ అధికారులు నుంచి ఎటువంటి స్పందన లేదని నీరు పేద కుటుంబాలకు ప్రభుత్వ మే న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి కి రెండు చేతులు జోడించి వేడుకుంటున్నాము అని కోరారు.ఈ కార్యక్రమంలో బిరోల్లా నవీన్, సార్ల అరుణ్, సదొల్ల సంజు, గణబాయి, రాధాబాయి పాల్గొన్నారు.

## పరంపరా సంస్కృతిక సారథ్యంతో సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చిన భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే మే 26:** జిల్లాలోని మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల వచ్చే భక్తులకు వినోదాలను అందించే విధంగా తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పరంపరా ఫౌండేషన్ సమన్వయంతో నిర్వహిస్తున్న సంస్కృతిక కార్య క్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.ఈ కళా వైభవంలో సోమవారం రాత్రి సరస్వతి ఘాట్ వద్ద నిర్వహించిన ప్రత్యేక జానపద భజన కార్యక్రమం ఘనంగా ప్రదర్శించబడింది.డాక్టర్ లింగశ్రీనివాస్ఆధ్వర్యంలో "లోకకళా వికాస పరిషత్" సమర్పిస్తున్న ఈ జానపద భజన కార్యక్రమంలో 25 మంది కళాకారులు పాల్గొన్నారు. ప్రాచీన జానపద వాయిద్యాలను వినియోగిస్తూ సంప్రదాయ భజనను ఆవిష్కరించే ఈ అరుదైన కళారూపం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.నవవిధ భక్తి మార్గాలలో ఒకటైన భజన సంప్రదాయాన్ని సజీవంగా నిలబెట్టే ఈ ప్రదర్శన ఆధ్యాత్మికతతో పాటు జానపద సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది.ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న డాక్టర్ లింగశ్రీనివాస్ ఆలిండియా రేడియో బి –హై గ్రేడ్ ఆర్టిస్ట్‌గా ప్రసిద్ధి పొందారు. అమెరికా, కువైట్, మలేషియా తదితర దేశాల్లో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై అనేక ప్రదర్శనలు ఇచ్చిన ఆయన కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం నుండి జానపద ప్రదర్శనకళల్లో ఎంఏ, ఎంఫిల్, పీహెచ్డీ పట్టాలు పొందిన ఆయన ప్రస్తుతం ప్రభుత్వ డైట్ కళాశాలలో ఫ్యాకల్టీగా సేవలందిస్తూ, తెలంగాణ సాంస్కృతిక సారథిగా కొనసాగుతున్నారు.జానపద కళల అభివృద్ధి కోసం గత 25 సంవత్సరాలుగా "లోకకళా వికాస పరిషత్" ద్వారా అనేక వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ, యువతలో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుతున్నారు.ఈ బృందంలో రిథమ్ ప్యాడ్‌పై నవీన్ కుమార్, కీబోర్డ్‌పై వేణు, డ్రమ్స్‌పై రఘు, టీమ్ మేనేజర్‌గా లింగ మాధవి పాల్గొన్నారు.ఈ జానపద భజన కార్యక్రమం పుష్కరాలకు విచ్చేసిన భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడంతో పాటు తెలంగాణ జానపద కళా వైభవాన్ని ప్రతిబింబిస్తోంది.

## వేగంగా అన్లోడింగ్

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ - ధాన్యాన్ని వేగంగా అన్లోడింగ్ చేయాలని**

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మిల్లర్లకు సూచించారు**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 26**

మంగళవారం తూప్రాన్ మండలంలోని నవదుర్గ రైస్ మిల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యాన్ని త్వరగా అన్లోడింగ్ చేయాలని, హమాలి, లారీలను అందుబాటులో ఉంచుకోవాలని మిల్లర్లకు సూచించారు. అన్లోడింగ్ ఆలస్యం జరగకుండా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్లోడింగ్ లో హమాలీని షిఫ్ట్ ల ప్రకారం పని చేయించాలన్నారు. తూప్రాన్ గ్రామ శివారులో వరి ధాన్యం కొనుగోలు , నిల్వ కోసం ఏర్పాటు చేసిన ప్రైవేట్ గిడ్డంగిని పరిశీలించారు. తూప్రాన్, వర్గల్ శివంపేట మండలాల నుండి సేకరించిన వరి ధాన్యాన్ని ఈ గిడ్డంగిలో నిల్వ చేయనున్నట్లు తెలిపారు. గిడ్డంగిలోని నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు ,భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికా రులకు అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి,డీఎం సివిల్ సప్లై అధికారులు, మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం

**అక్రమ ఫైనాన్స్,వడ్డీ దందాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఏకకాలంలో ఆకస్మిక దాడులు**

**అధిక వడ్డీలతో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు....**

**అనుమతులు లేకుండా ఫైనాన్స్,వడ్డీ వ్యాపారం చేస్తే కేసులు నమోదు...**

**06 కేసులు నమోదు, రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు**

**1,77,000 ,విలువ గల బంగారు,వెండి ఆభరణాలు స్వాధీనం - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26**

జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు 15 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై 06 కేసులు నమోదు చేసి రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు, 1,77,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారుజిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించడం, అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు .ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు నిలిపివేయాలి

**మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి.**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 26**

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపడుతున్న మంత్రి, ఎమ్మెల్యేలకు ముందు రైతుల వడ్లు కొనుగోలు చేయాలని సూచించినందుకు ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు తీసుకోవడం అన్యాయమని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి విమర్శించారు.కార్మికులకు ప్రజల పక్షాన మాట్లాడే హక్కు ఉందనే విషయాన్ని గుర్తించకుండా అధికారులు మూర్ఖంగా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు.పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలపై జగిత్యాలలో నిరసన చేపడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు "ముందు వడ్లు కొనండి" అని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్ డ్రైవర్ అశోక్‌కు డ్యూటీకి రావద్దంటూ రిమూవల్ లెటర్ ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.డ్రైవర్ అశోక్ తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల సమస్యల గురించి మాత్రమే మాట్లాడానని స్పష్టం చేసినప్పటికీ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రిమూవల్ లెటర్ జారీ చేయడం కార్మిక హక్కుల ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలపై స్పందించడం ప్రతి ఉద్యోగి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల తరఫున మాట్లాడిన డ్రైవర్ అశోక్‌ను అభినందిస్తున్నామని తెలిపారు. వెంటనే డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న చర్యలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి, ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు.

## వ్యాయామం వలన మన ఆరోగ్యాన్ని మనమే రక్షించుకోవచ్చు



**చిలుకూరు :-మే 26(మీడియా టుడే )**

చిలుకూరు మండల కేంద్రంలో స్నేహ సంఘం వారు మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆర్థికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉండాలని వారి అభివృద్ధి కుటుంబాల అభ్యున్నతికి మరియు కుటుంబాలు ఉన్నతంగా కట్టబడుట కొరకు తోడ్పడుతుందని మహిళలు దృఢంగా బలంగా ఉంటే జీవితాన్ని పిల్లలను అదేవిధంగా చూసుకుంటారని వారికి కూడా శారీరిక వ్యాయామం తప్పనిసరి అని తెలియపరుస్తూ క్రీడలు నేర్పించడం యోగాలో భాగంగా ఆసనాలు వేయించడం సైకిల్ తొక్కించడం నేర్పడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు ఎంపీడీవో, సర్పంచ్, కార్యదర్శి, ఏపీవో,సిసి,వివో,అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# వరద విపత్తులు ఎదుర్కొనేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

ప్రాణ, ఆస్తి నష్ట నివారణే ప్రధాన లక్ష్యం. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి.

**-లోతట్టు ప్రాంతాలు, ముంపు రహదారులు, బలహీన చెరువు కట్టలపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

-ముంపు గ్రామాలు, కట్ ఆఫ్ ప్రాంతాలను ముందుగానే గుర్తించి పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి.

**-విద్యుత్ ప్రమాదాలు, పాత భవనాల కూల్చివేతలు, చెట్ల విరుగుడు ఘటనలపై అప్రమత్తంగా ఉండాలి.**

-వరదల అనంతరం వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి.

**-వరద విపత్తుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

రానున్న వర్షాకాలంలో సంభవించే వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరద విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారు లతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూగతంలో ఖమ్మం జిల్లాలో సంభవించిన భారీ వరదలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధతే ప్రాణ నష్టాన్ని తగ్గించే మార్గమని పేర్కొన్నారు.వరదలు ముందస్తు హెచ్చరికలు లభించే విపత్తులని, సరైన ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వరదల సమయంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ముఖ్య బాధ్యత అని అన్నారు. మానవ ప్రాణాలు, పశువుల ప్రాణనష్టం జరగకుండా చూడడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. 1077 టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వెంటనే సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారుల కాంటాక్ట్ బుక్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వరదల సమయంలో అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముంపుకు గురయ్యే గ్రామాలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధాలు తెగిపోయే గ్రామాల జాబితా, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు ముందు గానే సిద్ధం చేయాలని సూచించారు. ఎన్ని కుటుంబాలను తరలించాల్సి వస్తుందో, ఎన్ని పునరావాస కేంద్రాలు అవసరమవు తాయో, అందులో అవసరమైన సౌకర్యాలు ఏమిటో అన్న వివరాలతో ముందస్తు నివేదికలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సంబంధాలు తెగిపోయే గ్రామాల్లో అవసరమైన నిత్యావసర వస్తువులు ముందుగానే తగినంత నిల్వ ఉంచాలని సూచించారు. కమ్యూనికేషన్ కోసం ప్రత్యేక వ్యక్తిని నియమించాలని ఆదేశించారు. అన్ని పెట్రోల్ బంకులను అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. వరదల సమయంలో అత్యవసర ఖర్చుల కోసం సంబంధిత శాఖలకు జిల్లా యంత్రాంగం ముందస్తు నిధులు అందజేస్తుందని ,వాటిని బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు.ప్రతి మండలంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, తహసీల్దార్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా మండలాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.పాత ఇళ్లు కూలిపోవడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తున్నందున కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాలను ముందుగానే గుర్తించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. వరద నీరు ప్రవహించే కల్వర్టులు, క్రాస్ రోడ్లు, లోతట్టు రహదారుల వద్ద ప్రజలు దాటేందుకు ప్రయత్నించి ప్రమాదాలకు గురవుతున్నారని, అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి వరదల సమయంలో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. ప్రజలు దాటరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి మండలంలో భారీ చెట్లను గుర్తించి కొమ్మలు తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో వుడ్ కట్టింగ్ యంత్రం అందుబాటులో ఉండాలని తెలిపారు. అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో అవసరమైన డిమార్కేషన్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వర్షాకాలంలో పెచ్చులు ఊడిపోయే ప్రమాదంలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ప్రమాదకర గదులను వినియోగించరాదని సూచించారు. ముంపుకు గురయ్యే పాఠశాలల విషయంలో స్థానిక పరిస్థితులను బట్టి సెలవులు మంజూరు చేయాలని తెలిపారు.లోతట్టు, దూర ప్రాంత గ్రామాలు, కట్ ఆఫ్ గ్రామాలను ముందుగానే గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వరదల అనంతరం వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అన్ని రహదారులపై గుంతలను పూడ్చాలని, తాగునీటి పైప్‌లైన్‌లకు నష్టం వాటిల్లితే వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.గత అనుభవాల ఆధారంగా ముంపు గ్రామాలు, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సమీపంలోనే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తాళ్లు, టార్చ్‌లైట్లు, బోట్లు వంటి అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని,ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఒక కేంద్రంలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి మండలంలో మంచి ఈత తెలిసిన వ్యక్తుల జాబితా సిద్ధంగా ఉంచాలని సూచించారు. విపత్తు సమయంలో హీరోలాగా ప్రవర్తించడం ప్రమాదాన్ని పెంచుతుందని, వాలంటీర్లు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. ముందస్తు సిద్ధతతో 99 శాతం ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.వాగులు, చెరువులు, ఎగువ జిల్లాల నీటి మట్టాలు, ట్రిగ్గర్ పాయింట్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వాగులతో అనుసంధానమైన చెరువుల నీటి మట్టాలను కూడా క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. చెరువు కట్టల్లో బలహీనతలు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులకు గండిపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వరదల అనంతరం దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉంటుందని, మున్సిపల్, పంచాయతీ శాఖలు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, తాగునీటి లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూవరదల సమయంలో రాకపోకలు నిలిచిపోయే కట్ ఆఫ్ రహదారుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైనచోట్ల డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులను మరింతగా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు.నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలను వెంటనే డిమార్కేషన్ చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, ముంపుకు గురయ్యే రహదారులను ట్రాక్టర్లతో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. కీలక ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసు సిబ్బందిని నియమిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్షణ చర్యలకు అవసరమైన అన్ని సామగ్రిపై వెంటనే ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయి బృందాల్లో స్థానిక యువత, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. దీంతో వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం మరింత సులభమవుతుందని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో కూడా వరదల సమయంలో సమస్యలు తలెత్తే అవకాశమున్నందున ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు అన్ని గురుకుల విద్యాసంస్థలను పరిశీలించి ఎక్కడైనా నీటి ముంపు సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వరదల సమయంలో ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు విడుదలయ్యే పరిస్థితుల్లో దిగువ మండలాలకు ఇరిగేషన్ శాఖ ముందస్తుగా సమాచారాన్ని అందించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూకొన్ని సందర్భాల్లో వరద నీటి ప్రవాహ వేగం చాలా అధికంగా ఉంటుందని, దీనిని కూడా అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. రాబోయే గంటలో ఎంత మేర వరద వచ్చే అవకాశం ఉందో ముందుగానే అంచనా వేయాలని తెలిపారు. తరలించేందుకు ఇబ్బందిగా ఉండే వృద్ధులను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ మార్కెట్ యార్డ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా-



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 26**

పంట కొనుగోళ్లతో పాటు గోదాంలకు తరలించే రవాణా ప్రకియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లానీ ఇచ్చోడ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు వస్తున్న పంట దిగుబడులు, ప్రస్తుత కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సేవలపై ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యార్డ్‌లో జరుగుతున్న వివిధ పనుల పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్కెట్ యార్డ్‌కు పంటను తీసుకువచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. పంట కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, తూకాల్లో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, కొనుగోలు చేసిన పంటను సకాలంలో గిడ్డంగులకు తరలించేలా రవాణా చర్యలు వేగవంతం చేయాలని, రైతులకు చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో మండల ప్రత్యేక అధికారి రామారావు తహసీల్దార్ ఇమ్రాన్, పాక్స్ చైర్మన్ -హా. శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ జె.జకు,స్థానిక మార్కెట్, రెవెన్యూ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎస్పీకి డి.ఎస్.పి లకు బీజేవైఎం, బజరంగ్ దళ్ వినతి పత్రం



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 26**

భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గోమాతలని కాపాడాలని చట్టాలను కఠినంగా అమలు చేయాలని వినతీ పత్రం ఇవ్వడం జరిగిందిమెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో అక్రమంగా గోవులను వధిస్తున్న వారిపై మరియు గోవులను అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలనిహిందువుల ఆరాధ్య దైవంగా కోటి దేవతలను ఒక్క గోమాతలను పూజించుకుంటన్నం గోమాతలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరు ముందుండాలి అలాగే హిందువుల మనోభావాలను దెబ్బ తీయకుండా బక్రీద్ పండుగను ముస్లిం మతస్తులు జరుపుకోవాలని హిందూవుల మనోభావాలని గౌరవించాలని కోరుకుంటున్నాం అని అన్నారు ఈ కార్యక్రమం లో భజరంగ్ ధల్ అధ్యక్షులు పృథ్వి బీజేవైఎం నాయకులు సాయిబాబా, సాయి బబ్లు రాజు నాయకులు పాల్గొన్నారు.

# గాజుల లీలమ్మకు ఘన నివాళులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లా తనికెళ్ల వాస్తవ్యులు, దివంగత మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి సతీమణి లీలమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.ఆమె మృతి పట్ల మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు సంతాపం ప్రకటించారు.రంగారావు మంగళవారం ఉదయం దివంగత లీలమ్మ భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఆమె కుమారులు రాజేష్, సురేష్,నరేష్, కూతురు నిర్మలను రంగారావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో,బండి లక్ష్మీనారాయణ, యాస సత్యనారాయణ, గడల భాస్కర్ రావు, సర్పంచ్ గడల కళావతి, ఆకుల సురేష్,గడల సూర్యనారాయణ,యాస ముణేశ్వర్ రావు,యాస రామారావు,గడల సాగర్,గడల శ్రీనివాస్,పీ.వీ.రావు తదితరులు స్వర్గీయ లీలమ్మ పార్థివదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**పదోన్నతితో బాధ్యతలు పెరుగుతాయి**

**లిపదోన్నతి పొందిన అధికారులకు అభినందనలు తెలిపిన**

**మెదక్ జిల్లా ఎస్పీ. డి వి. శ్రీనివాస రావు ఐపీఎస్-**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 26**

ఉద్యోగంలో హోదా పెరిగిన కొద్దీ బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ సూచించారు. మెదక్ జిల్లా పరిధిలో ఇటీవల ఏఎస్సై స్థాయి నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతి పొందిన కృష్ణ, కృష్ణయ్య అనే ఇద్దరు అధికారులు మంగళవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం ఎస్పీ వారి చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలను అలంకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతులు కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా ప్రజల పట్ల మరింత బాధ్యతతో పనిచేసే అవకాశమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, చట్టపరంగా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తూ బాధితులకు తక్షణ సహాయం అందించాలని ఎస్పీ సూచించారు. జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి కీలక పాత్ర పోషించాలని, విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. నూతనంగా పదోన్నతి పొందిన అధికారులు తమపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# భూములకు రక్షణ కల్పించే వరకు ఉద్యమిస్తాం

**వచ్చే నెలలో పాదయాత్ర చేపడతాం - శాశ్వత పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తాం**

**గోదావరి ముంపు బాధిత రైతులను ఆదుకోవాలి**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మే26( మీడియా టుడే)**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట నుంచి రామన్నగూడెం వరకు గోదావరి వరదల కారణంగా వ్యవసాయ భూములు నీటిలో కలిసిపోతుండటంపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి వర్షాకాలంలో గోదావరి వరదల ప్రభావంతో వేలాది ఎకరాల వ్యవసాయ భూములు కోల్పోతున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. కోట్లాది రూపాయల విలువైన భూములు, వ్యవసాయ బోర్లు వరదల కారణంగా కాలగర్భంలో కలిసిపోతుండటం బాధాకరమన్నారు. రైతుల కష్టాలను ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ పట్టించుకోవడం లేదని విమర్శించారు.

**పాదయాత్ర చేపడతాం**

వ్యవసాయ భూముల రక్షణ కోసం ముళ్లకట్ట నుంచి రామన్నగూడెం వరకు పాదయాత్ర చేపడతామని లక్ష్మీనర్సింహారావు తెలిపారు. గోదావరి ఒడ్డున కాంక్రీట్ రక్షణ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఏటూరునాగారం నుంచి హైదరాబాద్ వరకు కూడా పాదయాత్ర చేపట్టేందుకు వెనుకాడబోమన్నారు.జూన్ నెలలో రైతుల సమస్యల పరిష్కారం కోసం విస్తృత ఉద్యమాలకు కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి భూములకు రక్షణ కల్పించాలని, లేని పక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు .అవసరమైతే మంత్రి సీతక్కను కలిసి సమస్య తీవ్రతను వివరిస్తామని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు ఎగ్గడి కోటయ్య, సాయిని మహేష్, అల్లి చిట్టి, బీఆర్ఎస్ నాయకులు వలిబాబా, యలవర్తి శ్రీనివాస్, కావిరి చిన్ని కృష్ణ, తాడూరి రఘు, తాటి కృష్ణ, కూనూరు అశోక్, దడిగల సమ్మయ్య, తుమ్మ మల్లారెడ్డి, గడదాసు సునీల్, ఉపసర్పంచ్ ఎల్లయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత తెలంగాణే ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ రాజర్షిషా**




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 26**
బాల్య వివాహ రహిత ఆదిలాబాదు జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మంగళవారం గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన వివిధ టోల్ ఫ్రీ నంబర్ల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే జిల్లాలో బాల్య వివాహ రహితంగా నిలిచిన గ్రామ పంచాయతీలను అభినందిస్తూ వారికి ప్రత్యేక ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహ రహిత తెలంగాణ సాధనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. చట్టప్రకారం వివాహానికి అమ్మాయిలకు కనీసం 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు అనేవి పిల్లలను చదువుకు దూరం చేయడమే కాకుండా, వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి బాలల బంగారు కలలను, వారి ఉజ్వల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తాయని, అందుకే సమాజంలో బాల్య వివాహాలకు చెక్ పెట్టి ప్రతి ఒక్కరూ బాల్యాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా పెద్ద నేరమని, ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహం జరిపించినా, దానికి సహకరించి నిర్వహించినా, లేదా ఆ వివాహాన్ని ఏ రూపంలోనైనా ప్రోత్సహించినా సరే... చట్టప్రకారం వారికి 2 సంవత్సరాల కఠిన జైలు శిక్ష లేదా ఒక లక్ష రూపాయల జరిమానా, లేదా కొన్ని సందర్భాల్లో ఈ రెండు శిక్షలను కలిపి విధిస్తారని పేర్కొన్నారు. పిల్లల హక్కులను కాపాడటం, వారిని ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే, వాటిని అరికట్టడానికి వెంటనే ప్రభుత్వ ఉచిత చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని, ప్రజలందరూ భాగస్వాములై బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, సర్పంచ్ పూనమ్ బోడ్కే, షూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ**



**మునగాల మే 26 (మీడియా టుడే)-:**
మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో. 11 కెవి విద్యుత్ లైన్. ఎల్ టి లైన్ కు. తగిలి గ్రామ పంచాయతీకి సంబంధించిన 20 వీధి లైట్లు. మరియు. దాదాపు గా 15 మంది. ఇండ్లలో. 15 ఫ్యాన్ లు. వారి ఇండ్లలో. లైట్లు. 15 కి పైగా. కాలి పోయాయి. ఇట్టి సమస్య తో పాటు. గ్రామంలో ఉన్న వివిధ సమస్యలు. సంబంధిత గ్రామ మండల డివిజన్ మరియు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి. వినతి పత్రం మరియు చరవాణి ల ద్వారా. మూడు నెలల నుంచి. చెపుతున్న. వారి నిర్లక్ష్యం ద్వారా ఇలాంటి అనర్థాలు జరుగుతున్నాయని గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే గతంలో గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫారం వద్ద. అగ్రికల్చర్ విద్యుత్తు సంబంధించిన వైర్లు గ్రామాలకు వచ్చే ఎల్ టి లైన్ మీద పడి. షాక్ సర్క్యూట్ కారణంగా. మంటలు చెలరేగి ఒకరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు అలాగే పొలాలలో తోటలో. మంటలు సంబవించి. పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డది. అప్పుడు వివిధ గృహాలలో లైట్లు టీవీలు ఇంట్లో ఉన్న మోటార్లు. వివిధ మోటర్లు కాలిపోయి ఆర్థికంగా నష్టం జరిగింది. ఇదంతా కేవలం మునగాల విద్యుత్ ఏ ఈ. నిర్లక్ష్య వైఖరి కి. కారణం అలాగే ప్రజా ప్రతినిధుల. పట్ల. అనుచిత వైఖరి. విధుల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరించడం అలాగే నర్సింహా పురం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మహిళలకు. ఉచిత గర్భాశయ ముఖద్వారం పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో కేవలం ఒక కాంట్రాక్టర్. మెప్పుకోసం విద్యుత్ సరఫరా ఆపి. దాదాపుగా 50 మంది మహిళ లకు ఉచిత పరీక్షలు నిర్వహించే అవకాశాలు లేకుండా చేశారని అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల పాటు జరుగుతున్న ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో. వివిధ శాఖల అధికారులు. సమావేశాలు ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పిస్తూ తదితర సమస్యల పరిష్కారానికి క్రుషి చేస్తున్న కేవలం ఒక్క విద్యుత్ శాఖ అధికారులు మాత్రమే ఎలాంటి సమావేశాలు ఏర్పాటు చేయలేదని. సమస్యలపై విన్నవించిన పట్టించుకోని ఇలా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మునగాల విద్యుత్తు ఏ ఈ పై శాఖాపరమైన చర్యలు తీసుకోని గ్రామం లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా స్థాయి అధికారులను కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో. గ్రామానికి చెందిన సంబంధిత బాధిత కుటుంబాలకు చెందిన వారు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**కష్టపడి చదివితే విజయం సాధ్యం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 26**
విద్యార్థులు చిన్నప్పటి నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది పిల్లలు, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 85 శాతం పైగా మార్కులు సాధించిన 50 మంది విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రాలను అందజేసి, అభినందించారు. సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు తాము భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, డాక్టర్స్, ఇంజనీర్స్, ఏఐ టెక్నాలజీ, చార్టెడ్ అకౌంటెంట్, పైలట్ వంటి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకున్నామని జిల్లా ఎస్పీకి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత స్థాయికి ఎదిగి, వారి సంరక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్టలను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా త్వరలోనే కెరీర్ గైడెన్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి, వివిధ ఉద్యోగ అవకాశాలు, ఉన్నత విద్య, పోటీ పరీక్షలపై నిపుణులతో శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక ఐపీఎస్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "పోలీస్ ప్రజా భరోసా" పోలీస్ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే తాపత్రయంలో ఎస్పీ కే నరసింహ ఐపీఎస్



**చిలుకూరు :-మే 26(మీడియా టుడే )**
ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు, చిలుకూరు ౫× హనుమాన్ నాయక్ , మండల కేంద్రం లోని కట్టకొమ్ము గూడెం గ్రామం లో "పోలీస్ ప్రజా భరోసా" కార్యక్రమం ద్వారా, రైతులు ఎండిన వరి కొయ్యలకు నిప్పు పెట్టకూడదని, నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, షీ టీమ్స్ పైన పోలీసు కళాభృందంతో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది హనుమాన్ నాయక్ గారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ గారి అధ్వర్యంలో నకిలీ విత్తనాలు, సైబర్ నేరాలపై, సీసీ కెమెరాల ఉపయోగం పై,రోడ్డు నియమ నిబంధనలపై, బాల్య వివాహాల నిర్మూలన పై, గంజాయి మత్తు పదార్థాలపై, షీ టీమ్స్ పై పటిష్టంగా పనిచేస్తున్నమని తెలిపారు. చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం లి లికార్డ్ వివరాలు, ఓటీపీ లి లివివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే కోదాడ షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గ్రామాలలో ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానం అని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శ్రీను, వీరబాబు పోలీస్ కళా బృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, సత్యం,చారి,కృష్ణ,నాగార్జున, గురు లింగం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ కె. హరిత



**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే26 ( మీడియా టుడే ):**
?జూన్ 1వ తేదీన కొమరంభీం ఆసిఫాబాద్ మండలం కొలం కొఠారి గ్రామానికి ముఖ్యమంత్రి విచ్చే స్తున్నం దున, అందుకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు కెరమెరి మండలం కోలం కొఠారి గ్రామాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. దాస్, ఆసిఫాబాద్ ఆర్డీఓ (RDO) లోకేశ్వర్ రావు, రాష్ట్ర ఇంజనీరింగ్ ముఖ్య అధికారులు మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి పర్యటన నిమిత్తం హెలిప్యాడ్ పనులను త్వరితగతిన, సంపూర్ణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో అంతర్గత రహదారులు, మురికి కాలువల పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పాత నిర్మాణాలను, మురికి కాలువల వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలన్నారు.?ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ప్రారంభించబోయే సీసీ రహదారి ఇరువైపులా ముగ్గులు వేయాలని, ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందజేసేందుకు సర్వసిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గృహాలను చక్కగా అలంకరించాలని, ఇందిరమ్మ ఇళ్ల ముందు పరిసరాలు చాలా శుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున, అందుకోసం ప్రత్యేక వేదికను సిద్ధం చేయాలన్నారు.?అదేవిధంగా, సభకు విచ్చేసే ప్రజలకు మరియు లబ్ధిదారులకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట్ల షామియానాలు, కుర్చీలు సిద్ధం చేసి ఉంచాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సభ ప్రాంగణంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా, ప్రతీ ఒక్క అధికారి తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి, ఏర్పాట్లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.?ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (ఇూూ) భిక్షపతి, పీడీ ప్రకాష్ రాజు, ఇంజనీరింగ్ శాఖల ఉన్నతాధికారులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి

# బాల్య వివాహాలతో బ్రతుకులు ఆగం

**బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**

**డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్**




**మెద జిల్లా మీడియా టుడే మే 26**

99 ప్రజాపాలన ప్రణాళిక భాగంలో భాగంగా మెదక్ జిల్లాలను కలెక్టర్ కార్యాలయం నందు మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు బాల్య వివాహం బతుకు ఆగమని నినాదంతో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనిసెఫ్ ప్రతినిధి డేవిడ్ రాజు బాల్యవివాల గురించి వాటి నివారించడంలో బాల్య వివాహ నిరోధక అధికారుల పాత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అధితులు డి ఆర్ ఓ అంబదాస్ రాజేశ్వర్ ,డి ఆర్ డి ఏ , శ్రీనివాసరావు డి ఎం ఎచ్ ఓ శ్రీరామ్, డి పి ఓ , యాదయ్య నర్సాపూర్ మున్సిపల్ చర్మన్ విచ్చేసి మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి స్వరూప రాథోడ్ మాట్లాడుతూ.. బాల్య వివరాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత వహించాలని , మెదక్ జిల్లాని బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని , ఒకవేళ బాల్య వివాహాలు జరిగితే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు మెడికల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్లు పంచాయతీ సెక్రటరీలు ఏఎన్ఎం ఐసిపిఎస్ సిబ్బంది సిహెచ్ఎల్ సిబ్బంది హబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో విషాదం

**వడదెబ్బతో రైతు కర్ల నర్సయ్య మృతి**

**ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మే26(మీడియా టుడే)**



మండల కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. ఏటూరు నాగారం గ్రామం, ఓడగూడెం వీధికి చెందిన రైతు కర్ల నర్సయ్య తీవ్రమైన వడదెబ్బకు గురై మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నిన్న (మే 25, 2026) రోజున ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో నర్సయ్య తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక వరప్రసాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. కష్టపడి పనిచేసే రైతు వడదెబ్బతో మరణించడంతో ఓడగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు

# గుంజ రామయ్య, అల్లం నాగరాజు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**జిల్లా పంచాయతీ అధికారికి ధీరావత్ సాలి పిర్యాదు**

**మిర్యాలగూడ, మే 26 (మీడియా టుడే)**



మాడా లోన్లు అప్లికేషన్ అని మాయ మాటలు చెప్పి, నాతో వేలిముద్రలు తీసుకొని, నేను ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ కి తప్పుడు ఫిర్యాదు చేసిన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామ ఒకటవ వార్డు సభ్యులు గుంజ రామయ్య, రెండవ వార్డు సభ్యులు అల్లం నాగరాజు పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని 3వ వార్డు సభ్యురాలు ధీరావత్ సాలి భర్త భాస్కర్ మంగళవారం జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మే 25న కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి చెందిన ఒకటవ వార్డు సభ్యులు గుంజ రామయ్య, రెండవ వార్డు సభ్యులు అల్లం నాగరాజు గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై అబద్దపు ఫిర్యాదు చేశారని, అట్టి విషయానికి సంబంధించి నేను కూడా ఫిర్యాదు చేశానని నా పేరును జత చేశారని, మా ఇంటికి వచ్చిన సదరు వ్యక్తులు మాడా లోన్లు దరఖాస్తులు అని మాయ మాటలు చెప్పి, నాతో వేలిముద్రలు తీసుకోవడం జరిగిందని, నాకు లోన్స్ అని అబద్ధపు మాటలు చెప్పి కలెక్టరే కార్యాలయంలో తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. తీర్మాణాలు లేకుండా నిధులు డ్రా చేస్తున్నారని, అనే అబద్ధపు మాటలతో ఫిర్యాదు చేసినారని, ప్రతి గ్రామ సభలో, ప్రతి తీర్మాణంలో నేను కూడా పాల్గొంటూ, గ్రామ అభివృద్ధిలో నా వంతు పాత్ర పోషిస్తున్నానని పిర్యాదు లో పేర్కొన్నారు.

# మన కాలనీ మన భద్రత మన బాధ్యత

**మీడియా టుడే ప్రతినిధి**

**నిజామాబాద్ జిల్లా మే 26 :**



ఆర్మూర్ పట్టణంలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యన్నారాయణ గౌడ్ అధ్వర్యంలో ఆర్మూర్ లోని రెండవ వార్డ్ లో ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల పట్ల కార్యక్రమాలపై సి సి కెమెరాల అవగాహన సదస్సు నిర్వహించినారు. ఇందులో భాగంగా రెండవ వార్డ్ కౌన్సిలర్ నాగేంద్ర, సాయినాథ్, సత్యనారాయణ ఖాందేశ్ కుల పెద్దలు, మహిళా సంఘాలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి రోగికి ప్రత్యేక వైద్య విధానంతో మెరుగైన ఫలితాలు సాధ్యం

**డా.టి.శ్రావంతి రెడ్డి**




**మహబూబ్ నగర్, మే 26 (మీడియా టుడే ప్రతినిధి)**

ప్రస్తుతం క్యాన్సర్ రోగాలకు అనేక రకాల ఆధునిక చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రోగి పరిస్థితిని బట్టి ప్రత్యేకంగా చికిత్సను నిర్ణయిస్తున్నామని డా. టి శ్రావంతి రెడ్డి తెలిపారు. మహబూబ్నగర్లో విలేకరుల సమావేశంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. క్యాన్సర్ చికిత్సలో ప్రధాన లక్ష్యం వ్యాధిని పూర్తిగా నియంత్రించడం లేదా తగ్గించడం మాత్రమే కాకుండా, రోగి జీవన నాణ్యతను మెరుగుపరచడమని ఆమె పేర్కొన్నారు. చికిత్స వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ను తగ్గిస్తూ, అవసరమైన చికిత్సను ఖచ్చితంగా అందించడం వైద్యుల ప్రధాన బాధ్యత అని చెప్పారు. ప్రస్తుతం ఆసుపత్రుల్లో హైలీ అడ్వాన్స్ మరియు న్యూ టెక్నాలజీ ఆధారిత రేడియేషన్ మెషిన్ లను ఉపయోగిస్తున్నామని, ఇటీవల వీటిని మరింత ఆధునికంగా అప్గ్రేడ్ చేసినట్లు వెల్లడించారు. ఈ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ ఉన్న భాగాన్ని మాత్రమే టార్గెట్ చేసి చికిత్స అందించడంతో చుట్టూ ఉన్న సాధారణ కణజాలానికి నష్టం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. రేడియేషన్ థెరపీ లో ప్రెసిషన్ పెరగడంతో పాటు పోసిషనింగ్ ఎర్రర్స్ కూడా గణనీయంగా తగ్గుతున్నాయని చెప్పారు. ఆధునిక ట్రీట్మెంట్ సిస్టమ్స్ వల్ల రోగులకు మరింత సురక్షితమైన మరియు సమర్థవంతమైన చికిత్స అందుతోందన్నారు. రోగి శరీరంలో చికిత్స సమయంలో జరిగే మార్పులను బట్టి ట్రీట్మెంట్ ప్లాన్ ను మార్చుకునే విధానాన్ని అడప్టివ్ రేడియోతెరపి అంటారని, దీని వల్ల చికిత్స ఫలితాలు మరింత మెరుగుపడుతున్నాయని వివరించారు. ఫాస్ట్ ఇమేజింగ్ టెక్నిక్ ద్వారా సింగిల్ బ్రీత్ లోనే స్కాన్ పూర్తి చేయగలుగుతున్నామని, దీనివల్ల ట్రీట్మెంట్ టైం తగ్గి రోగికి సౌకర్యం పెరుగుతోందని తెలిపారు. ప్రతి రోగికి చికిత్స విధానం వేర్వేరుగా ఉంటుందని, వైద్యుల సూచనల మేరకు మాత్రమే చికిత్స తీసుకోవాలని డా. శ్రావంతి రెడ్డి సూచించారు. ఆధునిక రేడియేషన్ థెరపీ ద్వారా క్యాన్సర్ రోగులకు మెరుగైన ఫలితాలు పొందే అవకాశాలు మరింత పెరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ రోహిత్ కుమార్, బి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

# అహ్మదీపూర్ గ్రామంలో 25 సీసీటీవీ కెమెరాలు

## ఆడియో మైక్ సిస్టమ్‌ను ప్రారంభించిన: సిద్దిపేట సిపి రష్మి పెరుమాల్

**చిగురు మామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 26**

సిద్దిపేట జిల్లాలోని గ్రామాలను మరింత సురక్షితంగా పటిష్టంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్ మన పోలీస్-మన ఊరు అనే వినూత్న సామాజిక పోలీసింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా సిపి గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కమిషనర్ కు , ఘనస్వాగతం పలికారుసిద్దిపేట సురక్ష నేత్ర సీసీటీవీల ప్రారంభోత్సవం చేశారు . గ్రామ రక్షణే ధ్యేయంగా సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా అహ్మదీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు , ప్రధాన కూడళ్లను కవర్ చేస్తూ ఏర్పాటు చేసిన 25 సీసీటీవీ కెమెరాలను, అలాగే ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు ఏర్పాటు చేసిన 14 మైకుల ఆడియో కనెక్టివిటీ సిస్టమ్‌ను సిపి రష్మి పెరుమాల్ గారు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సిపి ప్రారంభించారు. ఇదే వేదికపై వృద్ధులకు నడవడానికి ఉపయోగపడే చేతికర్రలను పంపిణీ చేశారు యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, క్రీడల వైపు మళ్లేలా ప్రోత్సహించేందుకు



గాను. .గ్రామ యువతకు మరియు పోలీస్ సిబ్బందికి మధ్య ఏర్పాటు చేసిన వాలీబాల్ మ్యాచ్‌కు సిపి టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గజ్వేల్ ఏసిపి నర్సింలు, గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఇనస్పెక్టర్లు,పోలీస్ అధికారులు ,సిబ్బంది మరియు అహ్మదీపూర్ గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి నరసింహారావు**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మే26(మీడియా టుడే)**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, లారీలు సకాలంలో రాకపోవడంతో బస్తాలను తరలించలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఏటూరునాగారంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల ఆవేదన - క్షేత్రస్థాయి పరిస్థితులు:పడిగాపులు: ధాన్యం పండించిన రైతులకు కనీసం గన్నీ బ్యాగులు (బస్తాలు) కూడా సకాలంలో ఇవ్వకుండా, కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాసేలా ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. లారీల కొరత ఆ అక్రమాలు: కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నా లారీలను ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. లారీ యజమానులు ఒక్కో లోడ్‌కు ?4,000 నుండి ?5,000 వరకు అదనంగా డిమాండ్ చేస్తున్నారని, దీనికి ప్రభుత్వం మరియు అధికారులు వత్తాసు పలకడం బాధాకరమని అన్నారు. కనీస వసతుల శూన్యం: తీవ్రమైన ఎండలు మండుతున్నా, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదు. రైతులు ఎండలోనే నానా ఇబ్బందులు పడుతున్నారు. కష్టపడి పంట పండించిన రైతులకు అండగా ఉండాల్సిన మంత్రులు, ప్రజాప్రతినిధులు వారి పట్ల తీవ్ర వివక్ష చూపుతున్నారు. రైతుల గోస ఈ ప్రభుత్వానికి తగలక తప్పదు. కాకులమర్రి లక్ష్మీనరసింహారావుప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని లారీలను ఏర్పాటు చేయాలని, అదనపు వసూళ్లకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుని, రైతులకు వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గణితశాస్త్రంలో కస్స శ్రీలతకు పీహెచ్.డీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 26 :**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కస్స శ్రీలత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'నానో్ద్రవాలు, హైబ్రిడ్ నానో్ద్రవాలు అయస్కాంత-ద్రవగతి ప్రవాహ విశ్లేషణ ' చేసి, ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి షేరి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, శక్తి వ్యవస్థలు, ఎలక్ట్రానిక్స్ శీతలీకరణ, పర్యావరణ నమూనా వంటి అధునాతన సాంకేతిక అనువర్తనాలలో ఉష్ణ, ద్రవ్యరాశి బదిలీ సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం, నానో్ద్రవాలు, హైబ్రిడ్



నానో్ద్రవాలతో కూడిన సంక్లిష్ట నాన్-లీనియర్ ప్రవాహ వ్యవస్థలను విశ్లేషించడానికి గాలెర్కిన్ ఫైనైట్ ఎలిమెంట్ పద్ధతిని, మ్యాట్ లాబ్-ఆధారిత సిమ్యులేషన్లను ఉపయోగించిందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు ఉష్ణ-ద్రవ వ్యవస్థలు, గతిశాస్త్ర పరిశోధనల పురోగతికి గణనీయంగా దోహదపడతాయని వివరించారు. డాక్టర్ శ్రీలత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్**

**మర్కూక్ మే 26(మీడియా టు డే )**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామస్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేయడం జరిగింది. శివార్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన గుర్వపల్లి ముత్తాగౌడ్ కు 24000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రూపంలో విడుదలైన చెక్కును మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామస్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ బాధితులకు తన తండ్రి గుర్వపల్లి బాలయ్య గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో బచ్చల సతీష్, దస్తగిరి,రాజు,కుమార్, కనకయ్య,ప్రభాకర్,జి.కనకయ్య స్వాతి,లలిత స్వప్న



గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం వద్ద లారీలు కోసం ఎదురు చూస్తున్న రైతులు



**భైంసా మే 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** కామోల్ గ్రామంలో ప్రభుత్వం వరి ధాన్యాలు కొనుగోలు కేంద్రం వద్ద కొందరు రైతులు యొక్క కంటా అయి మూడు నాలుగు రోజులు అవుతుంది లారీలు కోసం ఎదురుస్తున్నారు. అధికారులు మరి కొన్ని రైతులకు టోకెన్లు ఇచ్చి వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. వరి ధ్యానం కొనుగోలు కేంద్రం వద్ద తెచ్చి దాదాపు నాలుగు రోజులు అవుతుంది ఇంకా నాకు టోకెన్ ఇవ్వలేరు అంటూ రైతు రాగుల దేవేందర్ అన్నారు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి తొందరగా కొనుగోలు చేయాలని అధికారులకు రాగుల దేవేందర్ విన్నవించారు.

## విత్తన విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి**



మర్కూక్ మే 26(మీడియా టు డే ) సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం గణేశ్‌పల్లి గ్రామంలోని విత్తన విక్రయ కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా విత్తన నిల్వలు,అమ్మకాల రికార్డులు,రైతులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.జిల్లా వ్యవసాయ అధికారి డీలర్లకు ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన వరి సన్న రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో మొత్తం అమ్మకాలలో కనీసం 50 శాతం వరకు వరి సన్న రకాల విత్తనాల విక్రయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు సరైన సమాచారం అందిస్తూ ప్రభుత్వ సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఎస్.అనిల్ కుమార్,వ్యవసాయ అధికారి రాము,సంబంధిత డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారంలో వడదెబ్బతో టైలర్ మృతి

## ములుగు జిల్లా ఏటూరునాగారం

**మే26(మీడియా టుడే)**



వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన ఏటూరు నాగారంలో చోటుచేసుకుంది. స్థానిక గ్రామానికి చెందిన వెంకన్న అనే టైలర్ కొద్ది రోజుల క్రితం తన అమ్మవారి ఇంటికి వెళ్లిన సమయంలో తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తాకి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వెంకన్న మృతితో కుటుంబ సభ్యులు, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రస్తుతం మండలంలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: మహేష్ కుమార్ గౌడ్

**అంబర్ పేట మే 26 (మీడియా టుడే):**



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు నిచ్చారు .టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీ ఇచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

## నూతన బిసి సంక్షేమ శాఖ అధికారిగా కే. ఉపేందర్

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 26**



నూతన బిసి సంక్షేమ శాఖ అధికారిగా కే. ఉపేందర్ మెదక్ జిల్లా కు కమీషనరేట్ నుంచి బదిలీ పై వచ్చారూ. కలెక్టరేట్ క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ కు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నన్ను చులకన చేస్తే మీ పేరు రాసి చనిపోతా

**-కౌన్సిల్ సాక్షిగా మహిళా కౌన్సిలర్ ఆవేదన - నా వార్డులో పక్కా వార్డ్ కౌన్సిలర్ కు ఏం పని?**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 26** నేను ప్రజల మద్దతు తో కౌన్సిలర్ గా గెలిచాను . నా వార్డ్ అభివృద్ధికి నన్ను పని చేయకుండా అధికారులు కొంత మంది నాయకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నా వార్డ్ కు నిధులు ఇవ్వకపోయినా నా వార్డ్ లో వేరే వాళ్ళు పెత్తనం చేసిన నేను మీ అందరి పేర్లు రాసి చనిపోతా అని ఒక మహిళ కౌన్సిలర్ మున్సిపల్ సర్వ సభ్య సమావేశంలో కౌన్సిల సాక్షిగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మంగళవారం జిల్లా కేంద్రం అయిన మెదక్ మున్సిపల్ సర్వ సభ్య సమావేశం మెదక్ మున్సిపల్ కార్యాలయం లో చైర్మన్ కానుగు రాధిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం లోని 17 వార్డు కౌన్సిలర్ పాల అరుణ సిద్ధిరాములు మాట్లాడుతూ.. తన వార్డ్ కు నిధులు ఇవ్వకుండా నన్ను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా తన వార్డ్ లో తాము చేసిన పనులను ఇతరులు చేసినట్టు చెప్పుకుంటున్నారాన్నారు. వార్డ్ కౌన్సిలర్ గా నేను ఉన్న తరువాత ఇతరులకు ఏం పని అని ప్రశ్నించారు. తమ వార్డ్ లో జరిగే ఏ కార్యక్రమం అయినా అధికారులు తనకు సమాచారం ఇవ్వడంలేదన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే తాను అందరి పేరులు రాసి చనిపోతాను అని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన చైర్పర్సన్ కానుగు రాధిక మాట్లాడుతూ అలా ఏం జరగకుండా చూస్తామని అభివృద్ధి నిధులు అన్ని వార్డ్ లకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా అధికారులు ఏ సమాచారం ఇవ్వక పోయినా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కౌన్సిలర్ అరుణ మాట్లాడుతూ మళ్లీ ఇలా జరిగితే సహించేది లేదన్నారు. ఆమె అధికార పార్టీ కౌన్సిలర్ కావడం కొసమెరుపు. సొంత పార్టీ నాయకుల పైనే వివక్ష కొనసాగితే ప్రతిపక్ష పార్టీ ప్రతినిధుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అలాగే మున్సిపల్ సమావేశంలో 23 వార్డ్ కౌన్సిలర్ మద్దిబోయిన శృతి మాట్లాడుతూ నేను బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన తన వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## అభిమానుల మధ్య ఆనందోత్సాహాలతో వై. మహేందర్ బర్త్‌డే సెలబ్రేషన్స్

**ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వై. మహేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు**



**వికారాబాద్ మీడియా టుడే మే 26 :-** వికారాబాద్ పట్టణంలోని క్లబ్‌లో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏ×ఖమీా) జిల్లా అధ్యక్షుడు వై. మహేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మహేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులు, కూలీల సమస్యల పరిష్కారం కోసం వై. మహేందర్ చేస్తున్న కృషిని అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా వై. మహేందర్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రైతులు, కూలీల హక్కుల సాధన కోసం మరింత చిత్తశుద్ధితో పనిచేస్తానని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలతో పాటు సీనియర్ రిపోర్టర్ ఉప్పరి చంద్రశేఖర్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొని మహేందర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## పది రోజుల వ్యవధిలో మూడోసారి పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

**-సామాన్యుడి సంపాదనను కేంద్రం లూటీ**

**-చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోయిని వంశీకృష్ణ**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 26 :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో బోయిని వంశీకృష్ణ మాట్లాడుతూ... ఎన్నికలు పూర్తైన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో ఇంధన ధరలు పెరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు సామాన్య ప్రజల జేబులు ఖాళీ చేస్తోందని ఆరోపించారు.పెరిగిన ఇంధన ధరల ప్రభావం అన్ని నిత్యావసర వస్తువుల ధరలపై పడుతూ మధ్యతరగతి, పేద ప్రజల జీవనాన్ని మరింత భారంగా మారుస్తాయని , రైతు నుంచి ఆటో డ్రైవర్ వరకు ప్రతి వర్గం ఈ ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. "అచ్చే దిన్" పేరుతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు "భారాల దిన్" చూపిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని, పెంచిన ఇంధన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ. ప్రజల ఆవేదనను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకుని ధరలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ క్రియేటర్లకు గొప్ప అవకాశం

**మే 30లోగా రీల్స్ సమర్పించండి - ఆకర్షణీయ నగదు బహుమతులు పొందండి**

**జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా మే26(మీడియా టుడే)** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్'లో పాల్గొనాలని ఇన్‌ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా హ్యాండ్లర్లకు జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయం, ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర మేడారం, లక్నవరం ఉయ్యాల వంతెన, తెలంగాణ నయాగరా బొగత జలపాతం, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి అందాలపై 4ఖ నాణ్యతతో రీల్స్ రూపొందించి పంపాలని కోరారు.ములుగు జిల్లా పర్యాటక వైభవాన్ని డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఇది సువర్ణావకాశమని తెలిపారు.రూపొందించిన రీల్స్‌ను పెన్‌డ్రైవ్‌లో ములుగు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలి. లేదా జిల్లా పౌర సంబంధాల అధికారి రఫీక్ - 99483 92976, సహాయ పౌర సంబంధాల అధికారి వేణు - 94949 70535 నంబర్లకు వాట్సాప్ ద్వారా 30.05.2026 శనివారం సాయంత్రం 5 గంటల లోపు పంపించాలి.పోటీలలో గెలుపొందినవారికి ప్రథమ బహుమతి ?21,000/-, ద్వితీయ బహుమతి ?15,000/-, తృతీయ బహుమతి ?10,000/- నగదు బహుమతులు అందజేస్తారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన 02.06.2026 రోజున విజేతలను ప్రకటిస్తారు.బహుమతులు రాని రీల్స్‌లో కూడా కంటెంట్, నాణ్యత బాగుంటే వాటిని సంబంధిత క్రియేటర్ పేరుతో జిల్లా అధికారిక ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ పేజీలలో కోలాబరేషన్ పోస్టుల రూపంలో ప్రచురిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రియేటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ములుగు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో నలుగురికి జరిమాన

**-ఒకరికి నాలుగు రోజులపాటు సాధన శిక్ష**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 26 :** ఆర్మూర్ పట్టణం ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఐదుగురికి కోర్టులో హాజరు పరచగా నలుగురికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 40000/- రూపాయల జరిమానా విధించింది. ఒకరికి నాలుగు రోజుల సాధారణ శిక్ష జె ఎఫ్‌సి ఎం మేజిస్ట్రేట్ సరళ రాణి శిక్ష విధించినారు. వాహనదారులు తమ వాహనాలకు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు పెంచారని అదేవిధంగా జైలు శిక్షలు కూడా పెంచడం జరిగిందని, వాహనాల యాజమాన్యం తమ యొక్క ధ్రువపత్రాలు దగ్గర ఉంచుకోవాలని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.



## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మెదక్ ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

**పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

**పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి**

**విధుల్లో క్రమశిక్షణతో వ్యవహరించాలి**

**లిడ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి-**




**మెదక్ జిల్లా మీడియా టుడే మే 26**

చిన్న శంకరంపేట్ పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన ఎస్పీ.. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలపై కూడా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ.. ముఖ్య కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చూడాలని అధికారులకు సూచించారు. నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసి నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. స్టేషన్ రిసెప్షన్‌ను పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న రెమావతి ని ఆమె బాధ్యతల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా నిలుస్తూ, వారి ఫిర్యాదులను సక్రమంగా రాయించడంలో సహకరించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన సహాయం అందించాలని తెలిపారు.అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ.. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సందర్బంగా సీఐ లు సైదా, సందీప్ రెడ్డి, ఎసై శివనందం సిబ్బంది ఉన్నారు.

## డంప్ యార్డ్ రద్దుపై వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలి

**-సీడీఎంఏ శ్రీదేవి ని కలిసి వినతిపత్రం సమర్పణ**

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26 :**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని సిర్సపల్లి గ్రామంలో ప్రతిపాదిత డంప్ యార్డ్ ఏర్పాటును వెంటనే రద్దు చేస్తూ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని కోరుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో సీడీఎంఏ శ్రీదేవి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంత ప్రజలు, జేఏసీ నాయకులు, వివిధ ప్రజాసంఘాలు కలిసి డంప్ యార్డ్ రద్దు కోసం గత కొంతకాలంగా ఆందోళనలు, నిరసనలు, నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా డంప్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నించడం పూర్తిగా ప్రజా వ్యతిరేక చర్య అని విమర్శించారు.డంప్ యార్డ్ కారణంగా పరిసర గ్రామాల్లో గాలి, నీరు, భూమి కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, చెత్త నుంచి వెలువడే విషపూరిత వాయువులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు, అంటువ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు గురయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములు పాడైపోవడంతో పాటు భూగర్భ జలాలు కలుషితమై రైతులు తీవ్ర నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. హుజురాబాద్ ప్రజల ఆవేదనను, జేఏసీ నాయకుల విన్నపాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల తరపున ఎన్నోసార్లు ప్రభుత్వ పెద్దలకు, అధికార యంత్రాంగానికి విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన జీవో లేదా అధికారిక ప్రకటన విడుదల కాకపోవడం వెనుక కారణాలు ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు.ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని వెంటనే డంప్ యార్డ్ నిర్ణయాన్ని రద్దు చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగని ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని గుర్తించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీడీఎంఏ శ్రీదేవి ని కోరారు.అంతేకాకుండా, ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయకపోతే హుజురాబాద్ ప్రజలతో కలిసి మరింత ఉద్ధృతమైన ఉద్యమానికి సిద్ధమవుతానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈసందర్భంగా హెచ్చరించారు.

## ప్రతిష్టాత్మక 'చేంజ్ మేకర్ అవార్డు--2026'
## అందుకున్న యువ న్యాయవాది చైతన్య కిరణ్ మల్కాపురం

**నా రాజకీయ స్ఫూర్తి కేటీఆర్ అన్న.. ఈ అవార్డు ఆయనకే అంకితం" -- చైతన్య కిరణ్**




**వికారాబాద్ మీడియా టుడే మే 26 :-** సమాజ సేవ, యువజన చైతన్యం, విద్యా మరియు వైద్య రంగాల్లో విశేష సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన వికారాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ యువ న్యాయవాది, 'యువ చైతన్యం ట్రస్ట్' వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ చైతన్య కిరణ్ మల్కాపురం ప్రతిష్టాత్మక చేంజ్ మేకర్ అవార్డు--2026 ను అందుకున్నారు. ప్రముఖ సామాజిక సేవా సంస్థ 'బి ద చేంజ్' వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ ఐటీ సంస్థలు మైక్రోసాఫ్ట్ మరియు టెక్ మహీంద్రా భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో ఈ గౌరవ పురస్కారం ఆయనకు ప్రదానం చేశారు. సమాజంలో యువతను సానుకూల దిశగా నడిపించేందుకు, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు, పేద మరియు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేపడుతున్న కార్యక్రమాలను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అవార్డు స్వీకరణ అనంతరం చైతన్య కిరణ్ మాట్లాడుతూ తనకు లభించిన ఈ గౌరవాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. కేటీఆర్ నాయకత్వం, యువతకు అందిస్తున్న ప్రోత్సాహం, తెలంగాణ అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు."తెలంగాణను ఐటీ, పరిశ్రమల రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలబెట్టిన నాయకుల్లో కేటీఆర్ అన్న ఒకరు. యువత ఆలోచనలకు విలువ ఇచ్చి, కొత్త తరానికి అవకాశాలు కల్పించాలనే దృక్పథంతో ఆయన పనిచేస్తున్నారు. ప్రజల సమస్యలపై స్పందించే నాయకత్వం, అభివృద్ధి పట్ల దూరదృష్టి, యువతపై నమ్మకం నాకు ఎంతో ప్రేరణనిచ్చాయి. సమాజ సేవా కార్యక్రమాల్లో నేను ముందుకు సాగడానికి ఆయన ఆలోచనలు, నాయకత్వం స్ఫూర్తిగా నిలిచాయి" అని చైతన్య కిరణ్ పేర్కొన్నారు.విద్య, వైద్యం, యువజన సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత విస్తృతంగా పనిచేయాలని సంకల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల కోసం పనిచేసే ప్రతి యువకుడు సమాజంలో మార్పుకు కారకుడవుతాడని, అదే నిజమైన 'చేంజ్ మేకర్' లక్షణమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, యువ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఐటీ రంగ ప్రముఖులు పాల్గొని చైతన్య కిరణ్ మల్కాపురంకు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు వికారాబాద్ జిల్లాకు గర్వకారణమని పేర్కొంటూ ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## బాల్యవివాహాలను నిర్మూలించాలి

**- గుంజపడుగులో అవగాహన కార్యక్రమం**



**మంథని, మే 26 (మీడియా టుడే)**

బాల్య వివాహాలను నిర్మూలించాలని ఇందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండేవేనా సంధ్య భానేష్ కోరారు. మంగళవారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా బాల్యవివాహాలపై అవగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు 21 సంవత్సరాలు నిండిన అబ్బాయిలకు వివాహాలు చేయాలనే చట్టం నిబంధనను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయని చిన్న వయసులోనే వివాహాలు చేయడం వలన తల్లి, శిశువు ఆరోగ్యం ప్రమాదకర మన్నారు. అలాగే కుటుంబ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ఈ మేరకు గుంజపడుగు గ్రామంలో అందరి సహాయ సహకారాలతో బాల్యవివాహాలను అడ్డుకోవాలని సర్పంచ్ గ్రామ ప్రజలను కోరారు. పిల్లలను చదివించాలని చట్టాలను గౌరవించాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అరుణ, ఉప సర్పంచ్ ఎలుక లక్ష్మీ సదానందం, వార్డు సభ్యులు భోగే రాజేశ్వరి, దేవళ్ళ లక్ష్మీ, దొడ్డిపట్ల శంకర్, బోగే సంపత్ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తలంబ్రాల పంపిణిలో రామకోటి రామరాజు కృషి అమోఘం

**ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి - రామయ్య తలంబ్రాలు అందుకున్న ఎమ్మెల్సీ దంపతులు**

**గజ్వేల్ మే 26(మీడియా టు డే )**



భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాలు కల్యాణ వస్త్రాలను మంగళవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి రమాదేవి దంపతులకు అందజేసి తెలియజేసి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యానానికి ఈ దంపతులిద్దరు గోటితో వడ్లు ఓలిచి అందించి రామభక్తిని చాటుకున్నారన్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ కు చెందిన అపర రామభక్తుడు రామకోటి రామరాజు గత 30 సంవత్సరాలనుండి చేస్తున్న అధ్యాత్మిక సేవలు అమోఘం అని కొనియాడారు. రామయ్య కళ్యానానికి 300కిలోల గోటి తలంబ్రాలు అందించి కల్యాణంతరం తిరిగి 100కిలోల ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న లక్షల మంది భక్తులకు అందించడం అభినందనీయం అన్నారు. మేము కూడా భద్రాచల రామయ్య కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించి ఈరోజు ముత్యాల తలంబ్రాలు రామకోటి రామరాజు ద్వారా ఆదుకోవడం మా అదృష్టం అన్నారు.

## భూముల సర్వే కోసం ?10,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వడ్డేపల్లి మండల సర్వేయర్



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 26)**

జోగులాంబ గద్వాల వడ్డేపల్లి మండలంలో భూముల సర్వే చేయడానికి ఒక ఫిర్యాదుదారుడి నుండి అధికారికంగా లబ్ధి చేకూర్చేందుకు లంచం తీసుకుంటూ జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల సర్వేయర్ శ్రీ బ్రహ్మయ్య అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు బాధితుడు తన భూమిని సర్వే చేయాల్సిందిగా మండల సర్వేయర్ బ్రహ్మయ్యను ఆశ్రయించారు. అయితే, ఈ అధికారిక పనిని పూర్తి చేయడానికి సర్వేయర్ ?10,000 లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఈ విషయమై ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో వల పన్నారు. వడ్డేపల్లిలో ఫిర్యాదుదారుడి నుండి సర్వేయర్ బ్రహ్మయ్య ?10,000 లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి, ఆయనను లంచం సొమ్ముతో సహా పట్టుకున్నారు.నిందితుడి నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, ఆయనపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కోర్టుకు తరలించనున్నారు. అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు తెలిపారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కి మెమో రాండం అందజేత

**- గద్వాల జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కే మోహన్ రావు**

**- సీనియర్ న్యాయవాది మాజీ కౌన్సిలర్ బిన్సన్ రావు.**



**జోగులాంబ గద్వాల జిల్లామీడియా టుడే ప్రతినిధి ( మే 26 )**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం 2వ తేదీన డిజిటల్ హెల్త్ కార్డులను ప్రారంభించు సందర్భంగా ఉచిత ఆరోగ్య సేవలు ఆరోగ్యశ్రీ మరియు ఈ హెచ్ ఎస్ అత్యవసర వైద్య సౌకర్యార్థం కొరకు ప్రభుత్వ ఆదేశాల అభ్యర్థన గురించి సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ గద్వాల వారి ఆధ్వర్యంలో తేదీ 23 /6 /2021- 22న తెలంగాణ ముఖ్యమంత్రి కి జోగులాంబ గద్వాల జిల్లా సమీకృత భవనం( కలెక్టర్ కార్యాలయం) ప్రారంభోత్సవ సంద ర్భంలో తేదీ 12/ 6/23 పై సూచన లను అనుసరించి జోగులాంబ గద్వాల జిల్లా (నడిగడ్డ) ప్రజలకు వైద్య పరంగా ఆరోగ్యశ్రీ పథకం ఉద్యోగుల కొరకు ఈ హెచ్ ఎస్ మెరుగైన సేవలకు హైదరాబాదుకు వెళ్లాలన్న 300 కిలోమీటర్స్ పోవాల్సి ఉన్నది ప్రయాసతో కూడుకున్న పని అని ప్రభుత్వపరంగా ఆదేశాలు ఇస్తే జోగులాంబ గద్వాల జిల్లా జిల్లాతో పాటు పక్కల ఉన్న వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ మండలం వారికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో మెడికేవర్ టీమ్స్ అపోలో హాస్పిటల ద్వారా మెరుగైన సేవలు పొందుటకు ఆస్కారం ఉంటుందని పై తెలిపిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తెలంగాణ హైదరాబాద్ నందు రిజిస్టర్ కాబడి ఉన్నందున ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వవలసి ఉంటుందని మెరుగైన సేవలు ఇక్కడ ప్రజల చిరకాల కోరిక అని తమరు ఆదేశాలు ఇస్తారని ఆశించడం అయినది పైన కనపరిచిన సూచనలను మీ పరిశీలన అర్థమై జత పరచడమైనది

## అండూర్ గ్రామంలో వైభవంగా మల్లన్న స్వామి జాతర

**మల్లన్న స్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి**

**కాట సుధా శ్రీనివాస్ గౌడ్**



**జిన్నారం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 26 :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని అండూర్ గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి జాతర భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ జాతరలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసం, ఆధ్యాత్మికతకు మల్లన్న జాతర నిదర్శనమని తెలిపారు.

## రాబోయే గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర కార్యాచరణ**

**దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు**



**ములుగు జిల్లా మే26(మీడియా టుడే)**
రాబోయే గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు.మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం మెగా విశ్రాంతి భవనంలో గోదావరి పరివాహక ప్రాంతాలకు చెందిన భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు సుమారు రూ.1000 కోట్ల నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లను గుర్తించి, గోదావరి పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, భద్రత, వీఐపీ, వివిఐపీ పర్యటనలకు అవసరమైన ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు.అంతకుముందు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి ఆది,అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలు, చేపట్టిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (ప్రా) ద్వారా వివరించారు.ఈ సమావేశంలో నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు బుజంగరావు, వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం ఆర్డీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## కాటన్ జిన్నింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డికి ఘన సన్మానం



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 26**
ఆదిలాబాద్ కాటన్ జిన్నింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డిని మంగళవారం మార్కెట్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆయనతో పాటు మార్కెట్ కమిటీ సభ్యుడు ఉష్కేమ్ గణేష్‌ను కూడా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రైతులకు మార్కెట్ యార్డ్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్న శ్రీకాంత్ రెడ్డి సేవలను అభినందించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటన్ జిన్నింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతావార్ రాజకుమార్‌తో పాటు విలాస్, దినేష్ రెడ్డి, రాజేష్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం ఒక సంప్రదాయం కాదు

**- అది బాల్యంపై జరిగే అన్యాయం" -మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసినిలి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , మే 26 :**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన –ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు మహిళా వారోత్సవాల సందర్భంగా బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం ఒక సంప్రదాయం కాదు అది బాల్యంపై జరిగే అన్యాయం అని పేర్కొన్నారు. బాలిక చేతిలో పుస్తకం ఉండాలి, పెళ్లి తాళి కాదు అని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే 1098కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వివరించారు. సమగ్రంగా బాల్యవివాహాల రూపుమాపడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవండి అని సూచించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నిషేధంలో తామంతా భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలు రూపుమాపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన వాల్ పోస్టర్లను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కిషన్, సిడిపిఓ సుగుణ, డిప్యూటీ డిఎం హెచ్ ఓ జీ శ్రవణ్ కుమార్, వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో జొన్నల కొనుగోళ్లు వేగవంతం

**- రైతులు ఆందోళన చెందవద్దు - ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**

**- ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్**

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 26**
వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పండించిన జొన్నల కొనుగోళ్లు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ముందుగా రైతులు తమ సమీప కొనుగోలు కేంద్రాల్లో టోకెన్ తీసుకోవాలని, అనంతరం గన్ని బ్యాగులు తీసుకుని ధాన్యాన్ని 51 కిలోలకు నింపుకోవాలని సూచించారు. తర్వాత ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్ పక్కన ఉన్న వెయ్ బ్రిడ్జ్ వద్ద వాహనాన్ని తూకం చేయించుకుని తక్ చిట్ తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియలో డ్రైవర్ పేరు, లైసెన్స్ వివరాలు, వాహన నంబర్ సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.అక్కడి నుండి డాల్డా కంపెనీ గోడౌన్‌కు వెళ్లి ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని, అనంతరం ఖాళీ వాహనాన్ని తిరిగి వెయ్ బ్రిడ్జ్ వద్ద బరువు చేయించుకోవాలని సూచించారు. చివరగా మార్కెట్ యార్డ్‌లో తక్ పట్టి తీసుకోవాలని తెలిపారు.రైతులకు



ధాన్యం అమ్మకంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అడిగిన వెంటనే అన్ని అవకాశాలు కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా మరియు జిల్లా యంత్రాంగానికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే తనను నేరుగా సంప్రదించవచ్చని బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# అచ్ఛే దిన్ అంటే ఇదేనా సార్ మోదీ

**పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి రైతులను మోసం చేయడం దుర్మార్గం**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 26)**
మోదీ ఉంటే సామాన్యుడికి కష్టమే..! మే 15 నుంచి మే 25 వరకు..కేవలం పది రోజుల్లోనే పెట్రోల్‌పై ?8.06, డీజిల్‌పై ?7.80 బాదేశారని అచ్చే దిన్ అంటే ఇదేనా మోదీ సర్కార్ అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ లక్ష్మణ్ కేంద్ర ప్రభుత్వాని ప్రశ్నించారు..రైతు గోస యాత్ర కాదు.బిజెపి గోస యాత్ర రైతులకు పంటలు చేతికొచ్చే టైంలో వరుసగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వలన రవాణా వ్యవస్థపై భారం పడి రైతులకు నష్టం చేస్తుంది బిజెపి వాళ్లు కాదా అని అన్నారు.మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని డిసిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో కలిసి మాట్లాడుతూ అంతర్జాతీయ ముడి చమురు ధరలు తగ్గిన దేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం పెంచడం చాలా దుర్మార్గ మైన చర్య అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అధిక దిగుబడి వస్తే కొనవలసిన బాధ్యత కేంద్రానికి లేదా గతంలో కంటే నేడు తెలంగాణ రాష్ట్రంలో అధిక పంట ఉత్పత్తి అయిందని అందుకు హమాలీల లారీల కొరత వలన రైతులకు నష్టం జరుగుతుందని ఇలాంటి సందర్భంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి రైతులను మోసం చేయడం దుర్మార్గం అన్నారు.ఇంకా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో ఆధారణ చూసి ఓర్వలేక అసత్య ప్రచారం చేస్తున్నారని,రైతులను మోసం చేసింది ఎవరు..?అధికారంలో ఉంటే ఒక మాట ప్రతిపక్షంలో ఉంటే మరో మాటా..? 2017 లో మీటర్ల ఒప్పందాలపై గుట్టుచప్పుడు కాకుండా సంతకాలు నేడు రైతులపై ప్రేమ ఒలకబోస్తున్నట్టుగులాబీ గ్యాంగ్ డ్రామాలు తెలంగాణ సమాజం అంతా గమనిస్తోందని బిఆర్ఎస్ పార్టీ నాయకులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరిలు భాస్కర్ రెడ్డి అంజి సాగర్ మధు నాయుడు తదితరులు పాల్గొన్నారు

# జూపాక గ్రామపంచాయతీ ముందు కార్మికురాలును విధుల్లోకి తీసుకోవాలి

**-CITU ధర్నా**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26 :**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం జూపాక గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నటువంటి ఇల్లందుల విజయ అనే కార్మికురాలు (ఎంపీ డబ్ల్యూ ) వర్కర్ గా విధులు నిర్వహిస్తుంది, ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో అడ్మిట్ అయి, డ్యూటీ లోకిహాజరు కా నందున, పంచాయతీ కార్యదర్శి పాలకవర్గంతో కుమ్మక్కై ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసు ఇవ్వకుండా అకారణంగా కార్మికురాలని తొలగించి గత మూడు నెలలుగా తన పనిని తాను చేయించు కొకుండా అడ్డు పడుతూ బ్రతిమిలాడి కాళ్ళు మొక్కించుకున్న కూడా విధుల్లోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ మీద జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని, అకారణంగా కార్మికురాలు ని తొలగించిన వీరిపై చర్యలు తీసుకోవాలని ధర్నా అనంతరం మాట్లాడుతూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ తెలిపారు. జూపాక గ్రామపంచాయతీలో గత మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కార్యదర్శి డబ్బులు వాడుకుని, ప్రతిసారి లేటుగా వేతనాలు ఇస్తున్నాడని కార్మికులు ఆరోపించారు. జీతాలు చెల్లించాలని అడిగిన కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నాడని పాలకవర్గంతో కుమ్మక్కై, అక్రమ తొలగింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. అలాగే గ్రామపంచాయతీలో బీనామీ పేర్ల మీద మల్టీపర్పస్ వర్కర్ గా పనులు చేయించుకుంటూ, ఒక్కరికి వచ్చిన వేతనం ఇద్దరికి పంచి ఇస్తున్నారు, ఇది నిబంధనలకు విరుద్ధం కాదా ? అని ప్రశ్నించారు.ఇల్లందుల విజయ, మామ ఇల్లంధులు కొమురయ్య 30సం!!లు గ్రామా పంచాయతి లొ పనిచేసాడు, అతని తండ్రి 20 సంవత్సరాలు, గ్రామపంచాయతీలో అతి తక్కువ వేతనాలకు పనిచేసి సేవలందించారని, ఇప్పుడు కొత్తగా కార్మికులను ఆన్లైన్లో పేరు లేకుండా పనిచేయించుకోవడం తరతరాల నుండి పనిచేసిన కార్మికురాలు అన్యాయం చేయడం సరైనది కాదని దీని మీద దశలవారీగా, సీఐటీయూ ఆధ్వర్యంలో మండల స్థాయి లొ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికైనా పాలకవర్గం అంతర్గత రాజకీయ విభేదాలు పక్కన పెట్టి, వారి ఆధిపత్యం కోసం కార్మికుల పైన అజమాయిషీ చేయడం సరైనది కాదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ హుజురాబాద్ మండల అధ్యక్షులు ఆకునూరి సుధాకర్, జిల్లా కమిటీ సభ్యులు అడెపు అరవింద్, మండల ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ రాములు,కార్మికులు కొమురయ్య విజయ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం కుంభి గ్రామ సర్పంచ్

**భైంసా మే 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఈ సాంఘిక దురాచారాన్ని అంతం చేసేందుకు ప్రతి ఒకరూ బాధ్యతగా పని చేయాలని కుంభి గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కుంభి గ్రామంలో అంగన్వాడి కేంద్రం లోని బాల్య వివాహాలు పై గ్రామ సర్పంచ్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ చిన్నతనంలో వివాహం చేయడం వల్ల అనారోగ్యానికి



గురి కావడమే కాకుండా పుట్ట బోయే బిడ్డ మానసిక పరిపక్వత లోపించే ప్రమాదం ఉందన్నారు, చట్ట ప్రకారం వివాహానికి అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండి ఉండాలని స్పష్టం చేశారు ఈ వయస్సు కంటే తకువ ఉన్న వారికి పెళ్లి చేయడం నేరమని ఒకవేళ బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులు, బంధువులతోపాటు దానికి సహకరించిన ప్రతి ఒకరిని నేరస్తులుగా పరిగణించి చట్టం ప్రకారం అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారాని పేర్కొన్నారు.

## పట్టుదలతో ముందుకు సాగితే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలరు

**టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**

**దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట**

**: దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, మే26.**

పట్టుదలతో ముందుకుసాగితే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలుగుతారన్నారు టీజిఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ,తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యలు దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు, స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 30 మందికి స్కూటీలు, 15 మంది లబ్ధిదారులకు బ్యాటరీ వీల్ చైర్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దివ్యాంగులు స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులు కూడా ప్రభుత్వ సేవలు సులభంగా పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పట్టుదల, మనోధైర్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. దివ్యాంగులు సవ్యాంగులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారని కొనియాడారు. లక్ష్య సాధనకు కృషి, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని చెప్పారు.దివ్యాంగులు తమలో ఉన్న ప్రతిభను వెలికితీసుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తాను స్టాఫ్ నర్స్‌గా పనిచేసిన రోజుల్లో లెప్రసీ వార్డులో సేవలు అందించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, చేసే పనిలో సేవాభావం, నిబద్ధత ఉంటేనే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంతరావు, షఫీ, నర్సింలు, రాయకోటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా దళిత క్రైస్తవ హక్కుల నూతన సాధన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 26**

నాగర్ కర్నూల్ జిల్లా తాడురు మండలములోని యేసు ప్రార్థన మందిరం లో మంగళవారం నాడు నాలుగు నియోయాక వర్గాల నుండి వచ్చిన సేవకులు సంఘ పెద్దలు కలసి దళిత క్రైస్తవ హక్కుల సాధన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా, బెజవాడ రవి కుమార్,ఉపాధ్యక్షులుగా, సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పీఎం.జాన్ రామస్వామి, సంయుక్త కార్యదర్శిగా: ఎన్.పీ. సామేల్, కోశాధికారిగా,ఎ,జాన్ బుచ్చయ్య,కార్యవర్గ సభ్యులుగా యస్ మోషే, కె.సత్యం, యం.ఎజ్రా, సి హెచ్ కృష్ణయ్య.సలహాదారులుగా, పి. నతానియెల్, ఆర్.వెంకటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని నియోజక వర్గ మరియు మండలాల నుండి సేవకులు అబ్రహం, బర్నబాస్, క్రిష్టాఫర్, సైమన్, సాలమన్, బోయాజు, గోవర్ధన్, మిఖాయిల్, గుమ్మకొండా రాజు, అరుణ్ కుమార్, యోహాను పిటర్ నాగయ్య, లాజర్, ఇంకా అనుకులు పాల్గొన్నారు.దళిత క్రైస్తవ హక్కుల సాధన కోసం దళిత క్రైస్తవులకు ఎస్సీ స్టేటస్ కోసం ఏకముగా కలసి పోరాడి సాధించుకునే వరకు ఉద్యమిస్తామని నూతనముగా ఎన్నికైన కమిటీ ఈ సమావేశంలో భరోసా కల్పించారు.

## నాగారం డివిజన్ లో డీసి వాణిరెడ్డి పర్యటన

**సమస్యలను పరిష్కరించాలన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:నాగారం : మే 26**

కాంగ్రెస్ పార్టీ నాయకుల పిలుపుమేరకు ఘట్కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి మంగళవారం కీసర సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ టిపిఎస్ కృష్ణానగర్ కాలనిలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి కాలనీలో నెలకొన్న సమస్యలను ఆమెకు వివరించారు. తక్షణమే కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆమెను కోరారు. అనంతరం కాలనీలో ఉన్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని ఆమె దర్శించుకుని పూజలు నిర్వహించారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అత్యవసర పనులను తక్షణమే చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి ని శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి , యువ నాయకులు జీవన్ రెడ్డి, టీపీఎస్ కాలనీ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, డి ఈ నరేష్ , ఏ ఈ రవి కిరణ్ , వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, రఘుపతి రెడ్డి, రామ్ రెడ్డి, కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం

**విదేశీ వాణిజ్యాన్ని అందిపుచ్చుకునేలా రైతులకు తోడ్పాటును అందించాలి**

**వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులను కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాదు మే26 (మీడియా టుడే ప్రతినిధి):**

వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లా రైతాంగానికి మరింత ప్రయోజనం కలిగేలా వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా తోడ్పాటును అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను కోరారు. జిల్లా రైతాంగం తమ వ్యవసాయ ఉత్పత్తులను దేశ, విదేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్యపరంగా వారికి అనుసంధానం ఏర్పరచాలని అభిలషించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ(డీ.జీ.ఎఫ్.టీ), ఎ.పీ.ఈ.డీ.ఎ, జాతీయ పసుపు బోర్డు, నాబార్డు, ఇండియా పోస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. నూతన ఎగుమతిదారులను ప్రోత్సహించడం, ఎం.ఎస్.ఎం.ఈల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, జిల్లాల స్థాయిలో ఎగుమతులను గణనీయంగా పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ-కామర్స్ ఎగుమతుల ప్రదర్శన, ట్రేడ్ కనెక్ట్ పోర్టల్, పసుపు, వరి, సోయాబీన్, మొక్కజొన్న, పత్తి తదితర పంటల మార్కెట్ వైవిధ్యీకరణ అంశాలపై డీ.జీ.ఎఫ్.టీ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు విచ్చేసి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన, అధిక దిగుబడులను అందించే పంటల సాగు, సస్య రక్షణ చర్యలు, పంట ఉత్పత్తుల మార్కెటింగ్, విదేశాలకు ఎగుమతులు, ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం, సాగు నీటి యాజమాన్య పద్ధతులు తదితర అంశాల గురించి వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా రైతాంగం సేద్యపు రంగంలో ఆధునిక విధానాలు, శాస్త్రీయ పద్ధతులను అవలంభిస్తూ ఆదర్శ రైతులుగా పేరు పొందారని అన్నారు. ముఖ్యంగా ఆర్మూర్ ప్రాంత రైతులు అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేస్తారని, వ్యవసాయ ఉత్పత్తులు, నూతన వంగడాల విషయంలో అంకాపూర్ ప్రాంత రైతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా రైతాంగానికి ఆధునిక పద్ధతులలో పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ, విదేశీ వాణిజ్యంతో అనుసంధానం కలిగిస్తే ఈ ప్రాంత రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ ఆకాంక్షించారు. పురాతన, సంప్రదాయ పద్ధతుల స్థానంలో ఆధునిక సాగు విధానాలను తెలియజేయడం, కూలీల కొరతను అధిగమించేందుకు వీలుగా యంత్రీకరణను వినియోగించడం, మార్కెటింగ్ మెలుకువలు, పసుపు పంట నాణ్యతను పెంపొందించే ప్రాసెసింగ్ విధానాలపై తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. ఈ దిశగా నిజామాబాద్ జిల్లాను ఎగుమతి కేంద్రంగా ప్రకటిస్తూ, పసుపు, వరి రైతులకు అవగాహన పెంపొందించేందుకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించడం ఈ ప్రాంత రైతాంగానికి మేలు చేకూరుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. డీ.జీ.ఎఫ్.టీ ప్రాంతీయ సంచాలకులు ఎస్.ఎ.చవాన్ మాట్లాడుతూ, రైతులు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని అన్నారు. అప్పుడే వారికి గణనీయమైన లాభాలు సమకూరడంతో పాటు విదేశీ మారకద్రవ్యం పెరిగి రూపాయి మారకం బలపడుతుందని, ఇది ఒక రకంగా దేశానికి సేవ చేసినట్లు అవుతుందని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ నుండి ఔషధాలు, ఇంజినీరింగ్ విడి భాగాలు ఎక్కువగా విదేశాలకు ఎగుమతి జరుగుతున్నాయని, ఇదే కోవలో పసుపు, వరి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కూడా అధిక మొత్తంలో ఎగుమతి చేయవచ్చని అన్నారు. ఫారిన్ ట్రేడ్ పాలసీని అనుసరిస్తూ విదేశీ ఎగుమతులకు ప్రభుత్వం తగిన రాయితీలు వర్తింపజేస్తూ, అనేక విధాలుగా ప్రోత్సహిస్తోందని అన్నారు. నేటి పరిస్థితుల్లో ఈ-కామర్స్ ప్రాధాన్యతను గుర్తెరిగి, అవగాహనను పెంపొందించుకోవాలని, తద్వారా తాము ఉంటున్న ప్రాంతం నుండే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ఉత్పత్తుల ఎగుమతులు, వ్యాపార లావాదేవీలు జరపవచ్చని సూచించారు. డీ.జీ.ఎఫ్.టీ ద్వారా జిల్లా రైతాంగానికి తగిన తోడ్పాటు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు అధికారులు కేవీఎస్.శైలజ, ప్రత్యూష్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు విద్య, కే.జనార్ధన్ రెడ్డి, ఎ.పీ.ఈ.డీ.ఎ అధికారి నాయుడు, నాబార్డు డీ.జీ.ఎం ఎస్.ప్రవీణ్ కుమార్, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, రైతులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 26**

ఉట్నూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని , గుడిహత్నూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఓపీ నమోదు వివరాలు, మందుల నిల్వలు, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స విధానం తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకుని, ప్రజలకు ఎల్లప్పుడూ మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు.ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసిన ప్రాజెక్టు అధికారి, సాధారణ కాన్పులు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రతతో పాటు రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సూచించారు.ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే రోగుల చికిత్స కోసం ఓఆర్ఎస్ పొట్లాలు, అవసరమైన ఫ్లూయిడ్స్ మరియు ఇతర అత్యవసర మందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా వానాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు అప్రమత్త చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజల్లో వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అనుకూల ఓటర్ల తొలగింపునకు కేంద్రం కుట్ర

**" సర్ " పై అప్రమత్తంగా ఉండాలని పార్టీశ్రేణులకు కవ్వంపల్లి పిలుపు**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26 :**

కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓటర్లను ఓటరు జాబితాను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమం పట్ల కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ అనుకూల ఓటర్లను తొలగించే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ ఓటర్లను తొలగించే కుట్రలు జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే ఈ తరహా చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటరును కాపాడే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఓటరు జాబితాలను పరిశీలించి ఎలాంటి అవకతవకలు జరిగినా వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల ఓటు హక్కును రక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సర్ పై మండలాల వారీగా పార్టీ సమావేశాలు నిర్వహించడమే కాకుండా అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు పార్టీశ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అలాగే కార్యకర్తలు ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీపై విశ్వాసాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరేలా పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా చేపట్టిన సర్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని శ్రీశైలం గౌడ్ అన్నారు. జాబితాలో ఉన్న ఓటర్ల పేర్లు తొలగింపునకు గురికాకుండా చూడటంతోపాటు కొత్తవారిని ఎక్కువ సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేయించడం కూడా మనకు అంతే ముఖ్యం కావాలన్నారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, గ్రామస్థాయిలో పార్టీ విస్తరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సుధగోని లక్ష్మినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి, బండారి రమేశ్, లింగాల శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి




**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, మే 26.**

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి అన్నారు. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీ లేని రుణాలను పూర్తిగా మహిళా సంఘాల సభ్యులకు అందించినట్లు తెలిపారు. పట్టణంలో 212 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో అనరులకు కేటాయించిందని విమర్శించారు. అధికారులు కూడా అందుబాటులో ఉండేవారు కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారని తెలిపారు. ఇందిరా శక్తి కింద 119 మందికి రుణాలను మంజూరు చేసినట్లు వివరించారు. చీరలు రెండు రంగుల్లో ప్రభుత్వం పట్టణంలో 29 వేల మంది మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టిఎంసి విజయభారతి, కౌన్సిలర్లు , మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న మత్స్య సహకార సంఘం నామినేషన్లు



**అనంతగిరి మే 26 మీడియా టుడే-:**

కోదాడ మత్స్య సహకార సంఘం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగుతోందని ఎన్నికల అధికారి ఇందిరా తెలిపారు. ఖానాపురం, వెంకట్రాంపురం, కోదాడ గ్రామాల పరిధిలోని 9 డైరెక్టర్ స్థానాలకు పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖానాపురం గ్రామం నుంచి శీలం నాగేంద్రబాబు, గుండపల్లి రామారావు డైరెక్టర్లుగా తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ కేంద్రాల వద్ద అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు.

## ఘనంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:**



దమ్మాయిగూడ : మే 26 కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్లోని బండ్లగూడ ఆర్ జి కే కాలనీలో మంగళవారం అశేష భక్తుల మధ్య అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో నక్క ప్రభాకర్ గౌడ్, హరివర్ధన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొని ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.

## సెన్సెస్ సర్వేను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలి

### సర్వేను పర్యవేక్షించిన మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్: మే 25**

సెన్సస్ (జనాభా లెక్కలు) సర్వే ఎన్యూమరేటర్లు ఎటువంటి తప్పులకు తావు లేకుండా, పూర్తి పారదర్శకతతో డేటాను సేకరించాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ అధికారులకు సూచించారు. పకడ్బందీగా సెన్సెస్ 2027 చేపడుతున్న సర్వేను జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ పరిశీలించారు. మంగళవారం కీసర సర్కిల్ పరిధిలోని అహ్మద్ గూడ లో ఉన్న రాజీవ్ గృహకల్ప, చీర్యాలలోని జిన్నారం డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో అధికారులు సెన్సెస్ సర్వేను నిర్వహిస్తున్నారు. సెన్సెస్ సర్వేను ఎన్యూమరేటర్లు పూర్తిస్థాయిలో పారదర్శకతతో చేపట్టాలని ఇందుకోసం ప్రజలు సైతం అధికారులకు సహకరించాలని ఆయన సూచించారు. ఆయన వెంట కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా ఉయ్యాల నర్సయ్య నియామకం



**కోదాడ మే 26 (మీడియా టుడే)-:**

బిఎల్‌కు దిగువన ఉన్న పేదలకు న్యాయసహాయం అందించడానికి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ (న్యాయ సహాయక న్యాయవాది)గా యువ న్యాయవాది ఉయ్యాల నర్సయ్య ను నియామకం చేస్తూ ఆర్డర్ నెం.=ాజ.1348 /ూాూా/2026 ద్వారా సోమవారం నాడు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా నియామించబడిన ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ లక్ష రూపాయల లోపు ఆదాయం కలిగిన పేదలకు,న్యాయవాదిని నియమించుకోలేని పేదలకు న్యాయ సహాయ చేయడానికి నన్ను నియమించిన రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు. అందరికి న్యాయం అందించడానికి నా శక్తి మేరకు కృషి చేస్తానని, అభాగ్యులకు అండగా ఉంటానన్నార .న్యాయవాదిగా 16 సంవత్సరాల నుండి ఎంతోమందికి నా న్యాయ సేవలు అందించానని,ఇప్పుడు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా పేదలకు అన్ని రకాల న్యాయ సేవలు 3 సంవత్సరాల పాటు కొనసాగడానికి నన్ను లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా నియమిస్తూ ఆర్డర్ వచ్చినట్లుగా తెలిపారు.అందరికీ అందుబాటులో ఉంటూ కక్షిదారులకు న్యాయం చేస్తానని,చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ,న్యాయ వ్యవస్థ గౌరవం పెంచుతూ, చట్టం పరిధిలో తగిన సహాయ,సహకారాలను పేద ప్రజలకు అందిస్తానని చెప్పారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా నియామకం అయిన ఉయ్యాల నర్సయ్య ను పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందించారు.

# సైబర్ నేరాల బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశం

### సైబర్ వారియర్స్‌తో దృశ్య సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్




**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, మే 26.**

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఫంక్షన్ వర్టికల్ దృశ్య సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ రైటర్లు, కోర్టు డ్యూటీ అధికారులు, సైబర్ వారియర్స్ వర్టికల్ విభాగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలలో బాధితులకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాల్లో రూ.50 వేల లోపు డబ్బు కోల్పోయిన బాధితులకు మనీ రిస్టోరేషన్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ద్వారా త్వరితగతిన రీఫండ్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మిస్సింగ్ కేసు చేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. కోర్టు డ్యూటీ అధికారులు సిఎంఎస్ (కోర్టు మానిటరింగ్ సిస్టమ్)లో ప్రతిరోజూ కోర్టులో జరిగిన కార్యకలాపాలు, హియరింగ్స్, సమన్లు, సీసీ నంబర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు.అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ జరిగిన నేరాలను ఛేదించడం కంటే నేరాలు జరగకుండా నియంత్రించడం కీలకం ముఖ్యమని అన్నారు. జిల్లాలో రాత్రి వేళల్లో నిర్వహిస్తున్న నైట్ బీట్, పెట్రోలింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెట్రోలింగ్ వాహనాల్లో ఏర్పాటు చేసిన జీపీఎస్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందో లేదో ఎస్‌హెచ్‌వోలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశిం చారు. దొంగతనాల నియంత్రణలో బీట్ అధికారులు, పెట్రో కార్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.స్టేషన్ రైటర్లు, సైబర్ వారియర్స్ ప్రతి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వివిధ కేసుల్లో నిర్దేశిత కాలవ్యవధిలో చార్జిషీట్లు దాఖలు చేసేలా ఎస్‌హెచ్‌ఓలకు సహాయకారిగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డి4సి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రవి, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, సైబర్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్న వాహనదారులు




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 26 :**

ఆర్మూర్ పట్టణంలోని పలు పెట్రోల్ బంకులలో కనీస వసతులు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్మూర్ పట్టణంలో, మామిడిపల్లి చౌరస్తా, పెర్కిట్ పెట్రోల్ బంకులలో శుభ్రమైన మరుగుదొడ్డు, త్రాగునీరు, వాహనదారులకు గాలి నింపే యంత్రాలు, పెట్రోల్ నాణ్యత సరిగ్గా ఉందా లేదా చూసుకోవడానికి ఫిల్టర్ పేపర్, ఇటువంటి సదుపాయాలు కచ్చితంగా ఉండాలి. ఈ సదుపాయాలు ఏ ఒక్క పెట్రోల్ బంకుల్లో లేక ప్రజలు మండిపడుతున్నారు. ద్విచక్ర వాహనాలు కుటుంబ సభ్యులతో ఎంతోమంది ప్రయాణిస్తూ ఉంటారు. కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. యాజమాన్యాలు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని వాహనదారుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వందలాదిమంది ప్రయాణికులు, మహిళలు, వృద్ధులు, ప్రతిరోజు ఈ బంకులను వినియోగిస్తున్నప్పటికీ వారికి అవసరమైన తాగునీరు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్ బంకుల్లో ప్రజలకు అవసరమైన కనీస వసతులు కల్పిస్తున్నారా లేదా అనే విషయాన్ని జిల్లా సివిల్ సప్లై రెవెన్యూ అధికారులు లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు ఆయిల్ కంపెనీ అధికారులు తరచూ తనిఖీ చేయాల్సి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పూర్తిగా విఫలమైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని పెట్రోల్ బంకుల్లో తప్పనిసరిగా శుభ్రమైన వాతావరణంతో పాటు మంచినీరు శుభ్రమైన టాయిలెట్, ఉచిత గాలి సదుపాయం ఏర్పాటు చేయించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బంకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# శామీర్పేట తహసీల్దార్ ఏసీబీ వలలో..!

### రూ.30 లక్షల లంచం డిమాండ్.. రూ.2 లక్షలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత

### తహసీల్దార్ సుచరితతో పాటు డ్రైవర్ నాగేష్ అరెస్ట్.. నాంపల్లి ప్రత్యేక కోర్టుకు తరలింపు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (మే 26)**

మేడ్చల్ జిల్లాలో వరుసగా ఏసీబీ దాడులు జరుగుతున్న నేపథ్యంలో శామీర్పేట తహసీల్దార్ కార్యాలయంలో మరో అవినీతి వ్యవహారం వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. 30 ఎకరాల వ్యవసాయ భూమి నాలా కన్వర్షన్‌కు భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి తహసీల్దార్‌తో పాటు ఆమె వ్యక్తిగత డ్రైవర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్పేట మండల తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ సుచరితను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం వలపన్ని పట్టుకున్నారు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో నిర్వహించిన ఆపరేషన్‌లో ఈ వ్యవహారం బయటపడింది. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, శామీర్పేట మండలం ఆలియాబాద్‌కు చెందిన సుమారు 30 ఎకరాల వ్యవసాయ భూమికి నాలా కన్వర్షన్ దరఖాస్తుల ప్రాసెసింగ్, అనుమతులకు సంబంధించి ఎకరానికి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.30 లక్షలు లంచంగా డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందింది. దీనిపై విచారణ చేపట్టిన అధికారులు పక్కా ప్రణాళికతో ఆపరేషన్ నిర్వహించారు. ఈ వ్యవహారంలో తహసీల్దార్ సుచరిత తన వ్యక్తిగత డ్రైవర్ నాగేష్ ద్వారా ఫిర్యాదుదారుడి నుంచి రూ.2 లక్షలు పార్ట్ పేమెంట్‌గా తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డ్రైవర్ నాగేష్ వద్ద నుంచి రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అధికార బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించ కుండా అక్రమ ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించినట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో తహసీల్దార్ సుచరిత, డ్రైవర్ నాగేష్‌లను అరెస్ట్ చేసి నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో న్యాయపరమైన రిమాండ్ కోసం హాజరుపర్చినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఇదిలా ఉండగా, 2024లో కూడా శామీర్పేట తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసిన ఎమ్మార్వో సత్యనారాయణ లంచం కేసులో డ్రైవర్‌తో కలిసి ఏసీబీకి చిక్కిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. తాజాగా మరోసారి అదే కార్యాలయం ఏసీబీ వలలో చిక్కడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.ప్రజా సేవల కోసం పనిచేసే అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

## 65 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి

### - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**పరిగి మీడియట్ టుడే , మే 26:-**

మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో గల సమావేశ మందిరంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.65,07,540 విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవం తంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పట్వారి తులసి

మీడియా టుడే ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా మే 26 : జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు పోస్టర్ ను ప్రభుత్వ జిల్లా హెల్త్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ ఎల్. కె హాస్పిటల్ లో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో వడదెబ్బకు ఇటీవల ఎంతోమంది మరణిస్తున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు అత్యవసరం ఉంటేనే బయటకు పిల్లలని తాగునీరు ఎక్కువగా తీసుకోవాలి అదేవిధంగా ఓ ఆర్ ఎస్ పౌడర్ ని వాడుతూ ఉండాలని కొబ్బరి నీరు వాటర్ తో కూడిన పండ్లను ఎక్కువగా తీసుకొని తెల్లటి దుస్తులు ధరించాలని ఈ వేసవి కాలంలో ముఖ్యంగా చెరువుల ప్రాంతంలో వెళ్లి ప్రమాదానికి గురి కావద్దని వివిధ రకాలైన సూచనలు ప్రజలకు తెలియజేసి పట్వారి తులసి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే సేవలను ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది రాజు, వినయ్, సుధాకర్ పాల్గొన్నారు.

## రైతులకు ముందస్తు పంట అగ్ని ప్రమాదానికి గురి కాకుండా ప్రభుత్వం అవగాహన కల్పించాలి

**టేకుమట్లలో అగ్నిమాపక కేంద్రం వెంటనే ఏర్పాటు చేయాలి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ**



**భూపాలపల్లి / టేకుమట్ల మీడియా టుడే మే 26**

టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ చందర్ మాదిగ మాట్లాడుతూ టేకుమట్ల మండలంలోని గ్రామాలలో అగ్ని ప్రమాదాలకు రైతుల యొక్క మక్కలు మిర్చి కాలిపోయినవి రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంట అగ్ని ప్రమాదానికి కాలిపోతుంటే రైతులు అల్లాడుతున్నారు తక్షణమే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం అగ్నిప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు కాలిపోయిన పంటలకు నష్టపరిహారం అందే విధంగా వ్యవసాయ అధికారులు నివేదికను క్షుణ్ణంగా జిల్లా అధికారులకు పంపించాలని కోరారు రైతులకు న్యాయం జరగకపోతే రైతులను సమీకరించి ఆందోళన కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేణికుంట్ల శంకర్ ఎంఎస్పి మండల ఉపాధ్యక్షుడు అంబాలసారయ్య పాల్గొన్నారు

## అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం

**టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



**నిజామాబాదు మే26 (మీడియా టుడే ప్రతినిధి):**

కామారెడ్డిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా .నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, టీపీసీసీ కోఆర్డినేటర్లు, జిల్లా , మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూబూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి,అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మీపై ఉంది,ఉచిత బస్సు మొదలుకొని సన్న బియ్యం వరకు దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమం చేస్తున్నాం అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు,స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఎక్కడ లేని విధంగా పారదర్శకంగా కుల గణన సర్వే నిర్వహించాం,వరి వేస్తే ఉరి అని బిఆర్ఎస్ నేతలు అన్నారు.ఇప్పుడు రైతులపై బిఆర్ఎస్, బీజేపీ మొసలి కన్నీరు కారుస్తున్నారు,75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు.బిఆర్ఎస్ హయంలో కల్లాల్లో రైతులు ప్రాణాలు విడిచిన సంఘటనలు మరిచిపోలేదు, మాది చేతల ప్రభుత్వం,బిఆర్ ఎస్ ,కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా స్పష్టం చేశారు.ఎవరెన్ని చెప్పినా మళ్ళీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో,మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతంకి పైగా సీట్లు గెలిచాం అన్నారు.వచ్చే ఎన్నికల్లో జిల్లాలో క్లీన్ స్వీప్ చేస్తాం, ఇల్లు లేని పేదలకు ఇళ్లు అందజేయాలన్నది ఖర్గే,సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కల,విద్యా వైద్యానికి అత్యంత ప్రాధాన్యత అన్నారుకేసీఆర్ 7 లక్షల కోట్లు అప్పు చేసి పలాయనం చిత్తగించిన మొక్కవోని ధైర్యంతో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల నేతృత్వంలో పాలన జరుగుతుంది.కష్టపడి పని చేయండి పార్టీ తప్పక గుర్తిస్తుంది అని అన్నారు

## ఎన్కెపి 1 వివోఏలకు సంఘీభావం తెలుపుతూ మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు

**వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్**



**నేలకొండపల్లి మే26 మీడియా టుడే**

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాలలో సభ్యులైన మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తున్న వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా వివోఏలు చేపట్టిన నిరవధిక దీక్షలకు సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో వివోఏలు భాగస్వామ్యం కావడంతోపాటు మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు. వారి శ్రమకు తగిన వేతనాలు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో కుటుంబ పరంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్నికలకు ముందు వారికి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం వివోఏలు చేపట్టే ప్రతి ఉద్యమంలో తమ సంపూర్ణ సంఘీభావం, మద్దతు ప్రకటిస్తూ అండగా ఉంటామన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కెవి రామిరెడ్డి, నిరవధిక దీక్షలో గుత్తికొండ రాణి, విజయలక్ష్మి, మంకెనపల్లి శైలజ, శ్రీలక్ష్మి, బాజ వనజ, లక్ష్మి, సామ్రాజ్యం, కృష్ణకుమారి, కూచిపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**గజ్వేల్ మే 26(మీడియా టు డే )**

రైతుల వరి ధాన్యాని వెంటనే కొనుగోలు చేయాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యాడ్ వద్ద రైతు దీక్ష చేపడుతున్నామని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల జీవితాలతోచెలగాటమాడుతున్నారని రైతులను మోసం చేస్తున్నారని రైతుల పండించిన పంటలను కొనడం లేదని మండిపడ్డారు.పంటల కొనుగోలు ప్రక్రియ తెలంగాణ రాష్ట్రంలో తూతూ మంత్రంగా జరుగుతుందని తెలిపారు. ఎమ్మెస్పీ ధర నిర్ణయించడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, తెలంగాణలో ఎంత ధాన్యం పండిందనే కేంద్రానికి నివేదిక అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విప్లవమయ్యాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉండి మళ్ళీ రైతుల వద్దకు బీజేపీ రాష్ట్ర నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చడం సిగ్గుమాలిన చర్య అంటూ గజ్వేల్ బిఆర్ ఎస్ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.రైతుల పంటను కొనుగోలు చేయాలని రైతులకు మద్దతుగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద రేపు బిఆర్ ఎస్ రైతు దీక్ష,వంటావార్పు నిర్వహిస్తాం అని ఆయన అన్నారు. ఒకటో తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసివేస్తాం అని రైతులను ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు.కేంద్రం ధాన్యం కొనుగోలు,ఎమ్మెస్పీ డిక్లేర్ చేయకపోవడం బాధాకరం అని రైతన్నల సమస్యలు కేంద్ర ప్రభుత్వానికి పట్టవని,కార్పొరేట్ బడా బాబులను రక్షించడమే నరేంద్ర మోడీ విధానమని మండిపడ్డారు,,రైతుల వద్దకు రాష్ట్ర బీజేపీ నేతలు వచ్చి మొసలి కన్నీరుకార్చడం ఏంటని ఆయన ప్రశ్నించారు. 45 డిగ్రీల ఎండలో రైతులు పిల్ల పాపలతో కొనుగోలు కోసం పడిగాపులు కాస్తున్నారని, కనీసం వారికి కనీస సౌకర్యాలను కూడా కల్పించలేని దౌర్భాగ్య ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాల్లో ఒక గోదాం కూడా కట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్గారికి రైతులంటే వెన్నుముక అని , బిఆర్ఎస్ పార్టీ పుట్టింది రైతుల కోసం అని బిఆర్ఎస్ పార్టీ వెంటనే రైతుల పార్టీ అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గింజను కొనుగోలు చేయాలని మార్కెట్ వద్ద రైతు దీక్షకు బిఆర్ ఎస్ సిద్ధమైందని పేర్కొన్నారు.రైతు దీక్షకు ఆర్డీవో,కలెక్టర్, అధికారులు రావాలని,అధికారులు చొరవచుపకపోతే రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తాం అంటూ ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు.కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించి బాధ్యతారహితంగా వివక్ష చూపడం చాలా దారుణమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు,ఎంబరి రామచంద్రం, అనంతుల ప్రశాంత్, పిఎసిఎస్ చైర్మన్లు బట్టు అంజిరెడ్డి, ఆలేటి ఇంద్రసేనారెడ్డి, యూత్ వి నాయకుడు జుబేర్ పాషా ఎంపీపీలు పాండుగౌడ్, రమేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, అమరేందర్, మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్, మాజీ ఎంపీటీసీ పొట్టోల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అర్జున్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**నేలకొండపల్లి మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య**



నేలకొండపల్లి మే 26(మీడియా టు డే ) రైతులు పండించినవరి ధాన్యాని వెంటనే కొనుగోలు చేయాలని నేలకొండపల్లి మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. నేలకొండపల్లిలో మంగళవారంఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల జీవితాలతోచెలగాటమాడుతున్నారని రైతులను మోసం చేస్తున్నారని రైతులు పండించిన పంటలను కొనడం లేదని మండిపడ్డారు. పంటల కొనుగోలు ప్రక్రియ తెలంగాణ రాష్ట్రంలో తూతూ మంత్రంగా జరుగుతుందని తెలిపారు. ఎమ్మెస్పీ ధర నిర్ణయించడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, తెలంగాణలో ఎంత ధాన్యం పండిందనే కేంద్రానికి నివేదిక అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి మళ్ళీ రైతుల వద్దకు బీజేపీ రాష్ట్ర నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చడం సిగ్గుమాలిన చర్య అన్నారు.రైతుల పంటను కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని ఆయన కోరారు. ఒకటో తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసివేస్తామ ని రైతులను ఉత్తమ్ కుమార్ రెడ్డి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారని .రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని బ్రహ్మయ్య డిమాండ్ చేశారు.కేంద్రం ధాన్యం కొనుగోలు,ఎమ్మెస్పీ డిక్లేర్ చేయకపోవడం బాధాకరమన్నారు రైతన్నల సమస్యలు కేంద్ర ప్రభుత్వానికి పట్టవని,కార్పొరేట్ బడా బాబులను రక్షించడమే నరేంద్ర మోడీ విధానమని మండిపడ్డారు,రైతుల వద్దకు రాష్ట్ర బీజేపీ నేతలు వచ్చి మొసలి కన్నీరుకార్చడం ఏంటని ఆయన ప్రశ్నించారు. 45 డిగ్రీల ఎండలో రైతులు పిల్ల పాపలతో కొనుగోలు కోసం పడిగాపులు కాస్తున్నారని, కనీసంవారికి కనీస సౌకర్యాలను కూడా కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాల్లో ఒక గోదాం కూడా కట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్గారికి రైతులంటే వెన్నుముక అని , బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే రైతుల కోసమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పెట్రోల్ డీజిల్ రేట్లను పెంచి ప్రజలపై మరింత భారాన్ని మోపిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న పన్నును వెంటనే తగ్గించుకొని పెట్రోల్ డీజిల్ భారాన్ని తగ్గించాలని ఆయన కోరారు.

## దివ్యాంగులు సమాజంలో ఆర్థికంగా ఎదగాలి

**ఏపీఎం రజిత**

**మహబూబ్‌నగర్. మే 26(మీడియా టుడే):-**

దివ్యాంగులు సమాజంలో ఆర్థికంగా ఎదగాలని రెడ్డి ఫౌండేషన్ సభ్యులు భాను ఆద్వర్యంలో మంగళవారం గండీడ్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో దివ్యాంగులకు సమావేశం ఏర్పాటు చేసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 31 మంది సభ్యులకు ఎంటర్ప్రైజెస్ నుంచి 20వేల రూపాయలు శాంక్షన్ లెటర్స్ అందజేశారు. అదే విధంగా వారు సమాజంలో ఎదగడం కోసం రెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయం తీసుకొని స్వయంకృషితో ముందుకు సాగాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల దివ్యాంగులు, ఐకెపి సిబ్బంది, రెడ్డి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మీడియా టుడే
బుధవారం, మే 27, 2026

# చెరువులు కబ్జాకు గురి చేస్తే చర్యలు తప్పవు

## ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**నల్ల మట్టి తవ్వకాల పేరుతో శిఖం భూములు కబ్జా చేస్తే చర్యలు**

**చట్టానికి లోబడి పనిచేయాలని హితవు**

**ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పనని హెచ్చరిక**

**అక్రమ తవ్వకాల పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**



**నిజామాబాదు మే26 (మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో నల్ల మట్టి తవ్వకాల పేరిట చెరువు శిఖం భూముల కబ్జాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నల్ల మట్టి తరలింపు పేరుతో కొంతమంది దానిని దుర్వినియోగం చేస్తూ.. నల్లమట్టి తవ్వకాలు జరిపి చెరువు శిఖం భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి వారి సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ తదితర శాఖల అధికారుల నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేయబడతాయన్నారు.ఎవరు కూడా చట్టాన్ని ఉల్లంఘించి పనులు చేయవద్దని అలా చేస్తే చట్టపరమైన చిక్కులు ఎదుర్కోక తప్పదని సూచించారు. ఈ మేరకు సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్, మైనింగ్, పోలీసు, శాఖల అధికారులకు నిరంతర పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. సహజవనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి/ చిట్యాల మీడియా టుడే మే 26**



చిట్యాల మండలం చింతకుంట రామయ్యపల్లి గ్రామంలో ఎంఎన్ఆం ఇజిఎస్ నిధుల రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవన కార్యాలయాన్ని భూపాలపల్లి శాసనసభ్యులుగండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని శాసనసభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మటిక సుజాత రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ,మండల తహసీల్దార్, ఎంపిడిఓ,మండల పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మధువంశీ కృష్ణ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వడదెబ్బతగలకుండ తీసుకోవాల్సినజాగ్రత్తలు

## బోదులబండప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గీత

**నేలకొండపల్లిమే26మీడియాటుడే**



వేసవిలో వడదెబ్బకు ఇటీవల ఎంతోమంది మరణిస్తున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు అత్యవసరం ఉంటేనే బయటకు వెళ్లాలని నేలకొండ పల్లి మండల పరిధిలోని బోదుల బండ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గీత చెప్పారు. మంగళవారం ఆమె మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. తాగునీరు ఎక్కువగా తీసుకోవాలని. ఓ ఆర్ ఎస్ పౌడర్ ని వాడుతూ ఉండాలని కొబ్బరి నీరు.వాటర్ తో కూడిన పండ్లను ఎక్కువగా తీసుకొని తెల్లటి దుస్తులు ధరించాలని ఆమె సూచించారు. ఈ వేసవి కాలంలో ముఖ్యంగా చెరువుల ప్రాంతంలో వెళ్లి ప్రమాదానికి గురి కావద్దని వివిధ రకాలైన సూచనలు చేశారు.ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంట్లో నుంచి బయటకు రావద్దని ఆమె చెప్పారు. అత్యవసరమైతే గొడుగు వేసుకొని నెత్తికి టవల్ కట్టుకోవాలని వెళ్లాలని. కాటన్ దుస్తులనే వాడాలని ఆమె చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా బయటకు వెళ్లిన వారు వడదెబ్బ తగిలినట్టు నీరసంగా అనిపిస్తే వెంటనే స్థానికంగా ఉన్న వైద్యశాలకు వెళ్లాలని ఆమె సూచించారు.

# బీజేపీ యాత్రతో కదులుతున్న ప్రభుత్వం

**నెల రోజులుగా ధాన్యం కొనుగోలు లేదు**

**రైతుల గోస వర్ణనాతీతం - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



**నిజామాబాదు మే26 (మీడియా టుడే ప్రతినిధి):** బిజెపి చేపట్టిన బస్సు యాత్రతో రాష్ట్ర ప్రభుత్వం కదులుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు భువనగిరి, ఆలేర్, జనగాం మార్కెట్ యార్డులోని ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇప్పటికే ధాన్యం కొనుగోలు పూర్తి కావాల్సి ఉన్నా.. నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. రాష్ట్రంలోని పలుచోట్ల సుమారు 40 రోజులుగా ధాన్యం కొనుగోలు చేయని పరిస్థితి నెలకొంది అన్నారు. అనేకచోట్ల రైతులు తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారని పేర్కొన్నారు. తాము వెళ్తున్న మార్కెట్ యార్డ్ పేరును తెలుసుకొని ముందస్తుగానే లారీలను పంపుతున్నారన్నారు. ప్రభుత్వం ఇలాగే స్పందిస్తుందంటే తాము గ్రామ గ్రామాన వెళ్లి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ఒకవైపు వాతావరణ శాఖ ఎండలపై హెచ్చరికలు జారీ చేస్తే...రైతులు మాత్రం అదే ఎండలో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**ఎస్‌సిపీసీఆర్ కమిషన్ సభ్యురాలు చందన**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమం**

**బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేసిన అధికారులు, ప్రజలు**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే 26):** బాల్య వివాహాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్‌సిపీసీఆర్ కమిషన్ సభ్యురాలు చందన పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చందన మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని తెలిపారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాల నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

**బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ:**

ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి శారద ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు తెలిపారు. బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతిజ్ఞలో భాగంగా, "నేను బాల్య వివాహాలను ప్రోత్సహించను. నా పరిసరాల్లో బాల్య వివాహాలు జరుగకుండా కృషి చేస్తాను. బాలల హక్కులను కాపాడుతూ, బాల్య వివాహ రహిత తెలంగాణ నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తాను" అని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు రామ్మోహన్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ భోగేష్వర్ రావు, ఆల్వాల్ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, జిల్లా బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ త్రిములాదేవి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇమ్తియాజ్ రహీమ్, మండల డిప్యూటీ తహసీల్దార్ పృథ్వీ పాల్గొన్నారు. అలాగే ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సఖి బృందం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, యువజన సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మత సామరస్యంతో బక్రీద్ జరుపుకుందాం

**-బక్రీద్ ఏర్పాట్లకు 12 లక్షలు - ఈద్గాల వద్ద ప్రత్యేక వసతులు**

**-మేయర్ మహంకాళి స్వామి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 26(మీడియా టుడే )**

బక్రీద్ పండుగను మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు , కార్పొరేటర్లు , ముస్లిం మత పెద్దలతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ ఆదేశాలమేరకు బక్రీద్ పండుగ పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ రూ 12.00 లక్షల రూపాయలు వెచ్చించి ముస్లిం లు నమాజ్ చేసుకోవడానికి వీలుగా టెంట్లు , మంచి నీళ్ళు , మైక్ తదితర వసతులు నగర పాలక సంస్థ పరిధిలోని ఈద్గా ల వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బక్రీద్ సందర్భంగా నిబంధనలు పాటిస్తూ పశు వధ విషయంలో చివరి క్షణం వరకు వేచి చూడకుండా ముందుగా పశు వైద్యాధికారి నుంచి అనుమతి పొందాలని అన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు లేదా అపోహలు సృష్టించే మెసేజ్ లు పెట్టడం, షేర్ చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. సహాయం అవసరమైన పక్షం లో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో తమని సంప్రదించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలు కూడా పండుగ ఏర్పాట్లకు సహకరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ బక్రీద్ పండుగ పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని.ఇంకా ఏవైనా ఏర్పాట్లు అవసరమైన పక్షంలో దృష్టికి తీసుకురావాలని కోరారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా ఏడు ఈద్గాల వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. పశువధ విషయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఈ మేరకు త్వరితగతిన పశువుల ఆరోగ్య ధ్రువీకరణ జారీ చేసేందుకు అదనంగా సరిపడినశీత పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వధకు అర్హత లేని పశువులను తరలించేందుకు గోశాల కూడా సిద్ధంగా ఉందని అన్నారు. ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించిన భాధ్యతలను నిర్వర్తించాలని కోరారు. ఎ సి పి ముడుత రమేష్ మాట్లాడుతూ చట్ట ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. జంతు రవాణా, ఇతరత్రా విషయాల్లో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు సౌలభ్యం కలిగించేందుకు పోలీసులు పని చేస్తున్నారని గుర్తించాలని కోరారు.పశు వైద్యాధికారి ప్రసాద్ మాట్లాడుతూ పశు వధకు సంబంధించి ముందుగా తమ వద్ద అనుమతి తీసుకోవాలని కోరారు. ధరఖాస్తు ఫారాలు తదితర వివరాలకు తనను ఫోన్ నెం : 8790 997693 లో కూడా సంప్రదించవచ్చని తెలిపారు . ఈ సమావేశంలో సి ఐ లు ఇంద్రసేనా రెడ్డి , ప్రసాద రావు , రాజేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర పలువురు కార్పొరేటర్లు , ముస్లిం మత పెద్దలు , ఎన్ టి పి సి , సింగరేణి , ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు పాల్గొన్నారు.

# ఖానాపురం మండల కేంద్రంలో సీసీ రోడ్ల మరమ్మత్తు పనులకు శ్రీకారం

**ఆరు సంవత్సరాల సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్ దాసరి రమేష్**

**ప్రజల రాకపోకలకు ఊరట - స్థానికుల ఆనందం**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 26, మీడియా టుడే.**

ఖానాపురం మండల కేంద్రంలో నేషనల్ హైవే నుండి పలు వీధులకు వెళ్లే సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆ రోడ్ల మరమ్మత్తు పనులను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ ప్రారంభించారు.గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లు పాడైపోవడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారడంతో స్థానిక ప్రజలు పలుమార్లు సమస్యను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో స్పందించిన సర్పంచ్ దాసరి రమేష్ గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి జీపీ నిధుల ద్వారా సీసీ రోడ్ల మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌తో పాటు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ,"నేషనల్ హైవే నుండి వివిధ వీధులకు వెళ్లే ప్రాంతాల్లో సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రజలు నడవలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని అత్యవసర ప్రాతిపదికన జీపీ నిధులతో మరమ్మత్తు పనులు చేపడుతున్నాం. గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గంతో కలిసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు.సుమారు ఆరు సంవత్సరాలుగా ఈ సమస్య కొనసాగుతుండగా, ఇప్పుడు పనులు ప్రారంభం కావడంతో రెండు వీధుల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో రాకపోకలు సులభతరం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్ పరుచూరి సుబ్బారావు, వార్డు సభ్యులు అజహర్, మల్లికార్జున్, పార్టీ నాయకులు, గ్రామస్తులు కొణతం శ్రీనివాస్ రెడ్డి, గులాంబాబా, బోడ దేవా, నూర్ మహ్మద్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పండగలా ఎల్లమ్మ బోనాలు

**రాయికల్-మీడియా టుడే-మే 26:**



రాయికల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లమ్మ పట్నాల సందర్భంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇంటికో బోనంతో మహిళలు తరలి వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఓడి బియ్యం పోసి మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా పోతూరాజులు, బైండ్ల పూజారుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బండి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్, కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులకు, గంజాయి కేసుల్లో నిందితులకు

# సస్పెక్ట్ షీటర్స్ కు కోదాడ డివిజన్ స్థాయిలో కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమం

**హాజరైన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ - గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకోండి**

**- ప్రతిఒక్కరు సత్ప్రవతనతో ఉండాలి - పోలీసు దర్యాప్తులో నాణ్యత, సాంకేతిక కోణం పెరిగింది**

**- నేరాలకు పాల్పడితే త్వరతగతిన కఠిన శిక్షలు పడుతున్నాయి - మంచి ప్రవర్తన కలిగి ఉన్నవారి షీట్స్ ఎత్తివేయడానికి పరిశీలిస్తాం.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్**



**కోదాడ, మే 26 (మీడియా టుడే)-:**
అలవాటుగా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేస్తాం, జిల్లా భహిష్కరణకు చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హెచ్చరించారు. కోదాడ పట్టణం కేంద్రంలో కాశీనాదం పంక్షన్ హాల్ నందు కోదాడ డివిజన్ స్థాయి పాత నేరస్థులకు, గంజాయి కేసుల్లో ఉన్న నిందితులకు, సస్పెక్ట్ షీటర్స్ కు నిర్వహించ పరివర్తన, సత్ప్రవర్తన అవగాహన కార్యక్రమం నందు పాల్గొని అవగాహన కల్పించారు.నేరాలకు పాల్పడితే సమాజంలో వ్యక్తిగత గౌరవం తగ్గుతుంది, క్షణికావేశంతో నేరాలకు, దాడులకు పాల్పడితే భవిష్యత్తులో సమస్యలు తప్పవు, నేరానికి పాల్పడితే ఏనాటికైనా చట్టపరమైన కఠిన శిక్షలు పడతాయని తెలిపారు. చిన్న చిన్న తప్పులు, నేరాలు చేసి జైలు పాలవకుండా జీవితాన్ని ఆస్వాదించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తెలిపారు. గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలి అని సూచించారు. సత్ప్రవర్తన కలిగి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని గ్రామాలలో కాలనీలలో జరుగుతున్న అసాంఘిక చర్యల గురించి, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి, గంజాయి గురించి, సమాచారం ఇవ్వాలని, యువత సత్ప్రవర్తనలో నడిచేలా బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పోలీసు దర్యాప్తులో నాణ్యత సాంకేతిక కోణం వేగం పెరిగాయని నేరాలకు పాల్పడిన వారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా పోలీస్ శాఖ పని చేస్తుంది అన్నారు. నేరాలకు పాల్పడకుండా, ఇతరులను ఇబ్బందులకు గురిచేయకుండా మంచి ప్రవర్తన కలిగి ఉన్న షీటర్స్ పై షీట్స్ ఎత్తివేయడానికి భవిష్యత్తులో పరిశీలన చేస్తామని అన్నారు. సమాజంలో యువత నేరాలకు పాల్పడుతున్న తీరును వివరించారు, గంజాయి లాంటి మదకద్రవ్యాల మత్తులో ఆకృత్యాలకు, అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలని మంచి జీవితాన్ని అనుభవించాలని ఉన్నత స్థాయి చేరుకొని ఆదర్శంగా ఉండాలని కోరారు. అలవాటుగా నేరాలకు పాల్పడితే అలాంటి వారిని సమాజం పోలీస్ శాఖ ఉపేక్షించదని, బైండోవర్ చేయడం పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది, అవసరమైతే జిల్లా బహిష్కరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగి సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. మేళ్లచెరువు, గరిడేపల్లి మండలాలలో హత్య కేసుల్లో నేరస్థులకు జీవిత కాలం జైలు శిక్షలు పడ్డాయని తెలిపినారు. కోదాడ రూరల్ పరి గణపవరం గ్రామంలో జరిగిన యువకుని సాంకేతిక కోణంలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశాం అని తెలిపారు.

**బక్రీద్ పండుగ త్యాగాలకు ప్రతీక.**
ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పండుగ త్యాగాలకు, మత సామరస్యానికి ప్రతీక అని ముస్లిం సోదరులకు ఎస్పీ శుభాకాంక్షలు తెలినారు. హింసకు తావు లేకుండా అన్ని మతాలవారు కలిసి పండుగ జరుపుకోవాలని తెలిపినారు. అక్రమంగా గోవులను హింసకు గురి చేయకూడదని అన్నారు. అక్రమంగా పశువులను రవాణా చేసిన హింసకు గురి చేసిన అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, డివిజన్ లో పని చేస్తున్న ఎస్ఐ లు పరమేష్, అజయ్ కుమార్ నవీన్ కుమార్, సుదీర్ కుమార్, హనుమా, సతీష్ రెడ్డి, కోటేష్, అజయ్, గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికల ముందు ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొంజేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు**

**- జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే అండ - టి యు డబ్ల్యూజే ఐజేయుయూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు**



**నడిగూడెం, మే 26 (మీడియా టుడే)-:**
ఉమ్మడి రాష్ట్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పోరాటాల ఫలితంగానే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేశారని తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కోదాడ లినియోజకవర్గంలోని నడిగూడెం మండల కేంద్రంలో టియుడబ్ల్యూజే,ఐజేయు సభ్యత్వ నమోదు ప్రారంభించి మాట్లాడారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొంజేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా ఇంచార్జ్, జాతీయ కార్యవర్గ సభ్యులు కొంజేటి సత్యనారాయణగారు,చలసాని శ్రీనివాసరావు గారు ఆధ్వర్యంలో జిల్లా మహాసభ త్వరలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణలో ఒక్కటిగా ఉన్న జర్నలిస్టులను రెండుగా చీల్చి గత ప్రభుత్వం పబ్బం కడుపుకుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. జర్నలిస్టులను తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులు ప్రత్యేక రాష్ట్ర సాధనకు పాటుపడ్డారని గుర్తు చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులతోపాటు జర్నలిస్టులు కూడా రోడ్లపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని కీలక భూమిక పోషించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రత్యేక పథకాలు అందించాలన్నారు. జిల్లాలో 23 మండలాలు ఐదు మున్సిపాలిటీలలో పనిచేస్తున్నజూ జర్నలిస్టులకు మండల కేంద్రాలలో ఇండ్ల స్థలాలు ఇండ్లు మంజూరు చేసి, వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జర్నలిస్టులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని గుర్తు చేశారు. లితెలిపారు. ఈ సందర్భంగా 143 కి చెందిన పలువురు జర్నలిస్టులు ఐజేయులో చేరారు. కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జేయుయూనియన్ దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షులు బాదే రాము, జిల్లా కార్యదర్శి కోటా రాంబాబు, యూనియన్ ప్రతినిధులు షేక్ నాగుల్ మీరా, మహేష్, ఎస్ఎన్ మూర్తి, ఎండి అఫ్జల్, గోవిందు,శ్రీనివాసు, గోపి శ్రీహరి పాల్గొన్నారు.

# వ్యవసాయ భూముల సారాన్ని పెంచేందుకు పచ్చి ఎరువుల పంటలు ఎంతో ఉపయోగం

**భూముల సారాన్నిపచ్చి రొట్టె పైరుతో భూసారం పెంపు - గణపురం మండల వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య**



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే మే 26**
గణపురం మండలంలో వ్యవసాయ అధికారి ఐలయ్య మాట్లాడుతూ వ్యవసాయ భూముల సారాన్ని పెంచేందుకు పచ్చి ఎరువుల పంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ముఖ్యంగా జనుము, జీలుగ ,వంటి పచ్చి ఎరువుల పంటలను సాగు చేసి భూమిలో కలపడం ద్వారా నేల సేంద్రియ పదార్థం పెరుగుతుంది.పచ్చి ఎరువుల పంటల ప్రధాన ఉపయోగాలు నేల సారవంతత పెరుగుతుంది నత్రజని స్థిరీకరణ ద్వారా ఎరువుల ఖర్చు తగ్గుతుంది నేల నిర్మాణం మెరుగుపడి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందిలి కలుపు మొక్కల పెరుగుదల తగ్గుతుంది సూక్ష్మజీవుల క్రియాశీలత పెరిగి పంట దిగుబడి మెరుగవుతుంది రసాయన ఎరువుల వినియోగం తగ్గి సహజ వ్యవసాయానికి దోహదం చేస్తుంది అదే విదంగా గణపురం మండలంలోని రైతులకు ప్రభుత్వం పచ్చి ఎరువు విత్తనాలను సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. , జీలుగ కావాల్సిన రైతులు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంగమ్ చెల్పూర్ నందు ఆధార్ కార్డు, రైతు పాస్‌బుక్ వివరాలు అందచేసి పొందగలరు అని పేర్కొన్నారు.జీలుగ విత్తనాల ధర కేజీ కి పూర్తి ధర 163.50 సబ్సిడీ ధర 81.75 రైతు చెల్లించాల్సిన ధర 81.75.పచ్చి ఎరువు పంటల సాగుతో నేలలో నత్రజని శాతం పెరిగి భూమి సారవంతత మెరుగుపడటంతో పాటు రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఖరీఫ్ సీజన్‌కు ముందుగా పచ్చి ఎరువు పంటలను సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులు పచ్చి ఎరువుల పంటలను విస్తృతంగా సాగు చేసి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు

# ఐదు వేలుజీతం పని భారం ఎక్కువ ఐకెపి ఏవొ ఏల జీతం పెంచాలని డిమాండ్

**గణపురం ఐకెపి ఏవో ఏల అధ్యక్షుడు గుండా సంపత్**

**భూపాలపల్లి / గణపురం మీడియా టుడే మే 26**
గణపురం మండల కేంద్రంలో మహిళా సంఘం ఆఫీస్ ముందు ఎనిమిదవ రోజు సమ్మె చేయడం జరుగుతుంది ఐకెపి వివో ఎలా సమ్మె ఎనిమిదో రోజుకు చేరింది మా యొక్క డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మెను విరమించేది లేదని మండలం అధ్యక్షులు



వివోఏలు తెలపడం జరిగింది మేము 20 సంవత్సరాల నుండి ప్రభుత్వానికి వెట్టి చాకిరి చేయడం జరుగుతుంది మాకు వచ్చే జీతం ఐదు వేల రూపాయలు మాకు పెరిగిన నిత్యవసర వస్తువుల ఖర్చులకు స్కూల్ పిల్లల ఫీజులకు కరెంట్ బిల్లు పెట్రోల్ బిల్లు అన్నిటికీ సరిపోవడం లేదు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మాకు 20 వేల జీతం హెచ్ఆర్ పాలసీ 58 జీవోను సవరించి అర్హత ఉన్న వివోఏలను సీసీలుగా వివో లకు సాధారణ ఆరోగ్య భీమా 20 లక్షలు చేయవలసింది అని కోరుతూ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం ఇందులో గుండా సంపత్ అధ్యక్షులు కోశాధికారి శారద సునీత భాగ్యలక్ష్మి షకీలా పద్మ కవిత మహేందర్ స్వామి మమత అందరు పాల్గొనడం జరిగింది

# పంచాయతీ కార్మికులకు ప్రమాద భీమా



**రాయికల్-మీడియా టుడే-మే 26:**
రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ శ్రీమతి తలారి నాగమణి.... కార్మికుల సంక్షేమం కొరకు సొంత డబ్బులతో 8మంది గ్రామ పంచాయతీ కార్మికులకు ఒక్కొక్కరికి 5లక్షల రూపాయల ప్రమాద భీమా పాలసీ చేయించారు. అనంతరం సబ్బులు, సర్ఫు, కొబ్బరి నూనె వంటి వస్తువులతో పాటు ప్రమాద భీమా పాలసీ బాండ్ ను ఎంపీడీఓ చిరంజీవి కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, వార్డ్ సభ్యులు బొమ్మెన లక్ష్మి బాబు, బూస గంగమల్లయ్య, కొల్ల ప్రమీల నారాయణ, లింగంపల్లి లక్ష్మణ్, నేమిల్ల లత స్వామిరెడ్డి, కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

# గాలిపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి 9 వ వార్షికోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 26**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామం శ్రీ భక్తాం జనేయ స్వామి దేవాలయం 9 వ వార్షికోత్సవాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి వార్షికోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం రోజున 9 :30 నిముషాలకు ప్రత్యేక పూజలు పచామృతాబిషేకం మూల విరాట్టుకు సింధూరంసమర్పణ పశాపర్చన . నైవేద్యం ననీరాజనం సమూహీక హనుమాన్ పారాయాణంలు జరిగినవి వేద పండితులు వేణుగోపాల శర్మ పర్యవేక్షణ లో నిర్వహించారు వివిధ గ్రామాల మహిళ భక్తులు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు అనంతర ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన శ్రీ.వేణుగోపాలస్వామి శివాలయం ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఇట్టి అన్నదానం లో సుమారు గా 500 మంది భక్తులు పాల్గొన్నారు అనంతరం ఆలయంలో హరి హరభజన మండలి వారు హనుమాన్ భక్తిపాటలతో భజన కార్యక్రమం నిర్వహించినారు అనంతరం హనుమాన్ దేవాలయం కమిటి వారు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 9 వ వార్షికోత్సవం విజయవంతం చేసిన గ్రామ పెద్దలు గ్రామ ప్రజలకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టివేత.



**మహబూబ్‌నగర్. మే26(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా గండేడ్ మండల తాసిల్దార్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు మరియు ఇసుక డంపులు సీజ్ చేసినట్లు తాసిల్దార్ మల్లికార్జున్ తెలిపారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించే బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శులదే

**జెసి మధుసూదన్ నాయక్**




**మహబూబ్‌నగర్. మే26 (మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రము లోని ఎంపీడీవో కార్యాలయము మంగళవారం జెసి మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను పెంచే బాధ్యత గ్రామ కార్యదర్శి పై ఉంది అన్నారు. మండలంలో కస్లాపూర్ గోవిందపల్లి, జిన్నారం, లింగాయపల్లి, జిన్నారం తండా గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు పర్సంటేజ్ తక్కువ ఉండడంతో వాడు గ్రామపంచాయతీ కార్యదర్శులపై సమావేశం ఏర్పాటు చేసి వారి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన నిర్మాణం చేసుకోకుండా కాలయాపన చేస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఇల్లు కట్టని వారి స్థానంలో కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించి వేరే వాళ్లకు అనుమతి ఇవ్వాల్సిందిగా సూచించారు.

# జూన్ 1 నుండి మయూరి పార్క్‌లో ప్లాస్టిక్ నిషేధం

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**
:ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ మరియు పార్క్ పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని, మయూరి పార్క్ లో జూన్ 1 నుండి నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్ సింగ్,×ఖీఒక ప్రకటనలో తెలిపారుపార్క్‌లోకి ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళు ,, ప్లేట్లు, గ్లాసులు, స్పూన్లు మరియు ఇతర ప్లాస్టిక్ పదార్థాలు తీసుకురావడం అనుమతించడం జరగదని స్పష్టం చేశారు సందర్శకులు పర్యావరణహిత వస్తువులు మాత్రమే ఉపయోగించాలని కోరారు వన్యప్రాణులు, పక్షులు మరియు పార్క్‌లోని సహజ వాతావరణాన్ని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే హానిని తగ్గించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని,అందరు సందర్శకులు, పర్యాటకులు మరియు ప్రజలు ఈ నియమాలను పాటించి అటవీ శాఖకు సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. నియమాలు ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

## అలంకార ప్రయంగా మిగిలిపోయిన ఐమాక్స్ లైట్లు

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 26**



మెదక్ జిల్లా మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తానందు ఉన్నటువంటి భారీ ఐమాక్స్ లైట్లు వెలగకపోవడంతో చీకటి ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు.

అక్కడ కేవలం ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఏర్పర్చిన విద్యుత్ కాంతితో మాత్రమే కొద్దిగా వెలుతురు వస్తుంది. కొన్ని రోజులుగా మెదక్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తానందు కూడా ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయకపోవడంతో ప్రజలు ప్రమాద బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని వెంటనే మరమ్మతులు జయించి ట్రాఫిక్ సిగ్నల్ మెరుపరిచి అలాగే సైట్లను వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కనీస వేతనాల పెంపుదల కోసం డిమాండ్ ! -ఐఎఫ్ టీయూ




**నిజామాబాదు మే26 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ జిల్లా కమిటీ కనీస వేతనాలను పెంచినందుకు రాష్ట్ర సర్కారుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. సుమారు దశాబ్దిన్నర కాలం తర్వాత అయినా కనీస వేతనాలు పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ పెంపుదల చేస్తున్నప్పుడు సుప్రీంకోర్టు కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండాలని 2016 లో ఇచ్చిన తీర్పుని గమనంలో ఉంచుకున్నట్టు లేదు. ఏళ్ల తరబడిగా పలు హైకోర్టులలో పెండింగ్లో ఉన్నటువంటి దానిని సుప్రీంకోర్టు బాధ్యత తీసుకొని 2016 అక్టోబర్ లో కనీస వేతనం 26,000 ఉండాలని తీర్పిచ్చింది. ఈ తీర్పును పట్టించుకోకపోవడం అత్యంత శోచనీయం. అదేవిధంగా ఆర్ట్రాయిడ్ ఏదైతే సూచన చేశాడో ఆ సూచనలు కూడా ఇక్కడ విస్మరించారని అభిప్రాయపడుతున్నాం. సుప్రీంకోర్టు తీర్పుని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని, ఆక్ట్రాయిడ్ ఇచ్చిన ప్రమాణాల ప్రకారం కనీస వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు భారత కార్మిక సంఘాల సమాఖ్య నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బి భూమన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఎం శివకుమార్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముల్లె హమాలీ అధ్యక్షుడు ఎం మోహన్, నాయకులు బి. శంకర్, రమేష్ . తొంపే రాజు. దాసు. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు గర్భిణీలు, బాలింతలు చిన్నారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యము ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి/ మొగుళ్ళపల్లి మీడియా టుడే మే 26**





మొగుళ్ళపల్లి మండలం రంగాపురం గ్రామంలో మంగళవారం నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్వాడి కేంద్రాలేనని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల పిల్లలకు నాణ్యమైన ప్రాథమిక విద్య,పోషకాహారం ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు.అంగన్వాడి భవనాల నిర్మాణంతో చిన్నారులకు సురక్షితమైన,పరిశుభ్రమైన వాతావరణంలో విద్యాభ్యాసం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.మహిళలు, గర్భిణీలు ,బాలింతలు చిన్నారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్య, వైద్యం,సంక్షేమ రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి మల్లీశ్వరి , ఎమ్మార్వో ,ఎంపీడీఓ ,ప్రజాప్రతినిధులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మపురి కాలనీలో రూ.78 లక్షల సీసీ రోడ్డు పనుల పరిశీలన

**- పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, మే 26 (మీడియా టుడే ప్రతినిధి):**



శక్తి సాయి నగర్ డివిజన్ (పాత మల్లాపూర్ డివిజన్) పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో రూ.78 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఈ స్పందనతో కలిసి రోడ్డు పనుల నాణ్యత, పరిమాణాలు, లెవలింగ్, ర్యాంపుల నిర్మాణంపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.కార్యక్రమంలో మాదా శంకర్ గౌడ్, యాకూబ్, చారి, తీగుళ్ల శ్రీనివాస్, అల్లాడి కృష్ణ యాదవ్, నర్సింహారెడ్డి, ధర్మారెడ్డి, నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పద్మారెడ్డి, మెండ రఘువరన్, మల్లారెడ్డి, నెల్లుట్ల శ్రీనివాస్, రాపోలు శ్రీనివాస్, తునికి నాని, సూర్యవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలపై టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు

### నలుగురు అరెస్ట్ -- 6.7 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు, వాహనం స్వాధీనం



**వికారాబాద్ మీడియా టుడే మే 26 :-**

జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో నిషేధిత, నకిలీ పత్తి విత్తనాల విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కే. అన్వార్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు వేర్వేరు దాడుల్లో భారీ ఎత్తున నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.రావులపల్లి వద్ద నిర్వహించిన మొదటి దాడిలో నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను అక్రమంగా తరలిస్తున్న ఉప్పలపాటి వసంతరావును పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 2.5 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలతో పాటు రవాణాకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో నిందితుడు మహేందర్ రెడ్డి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చర్యల కోసం కొడంగల్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.అదే విధంగా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మరో దాడిలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు పునాకాల సురేష్, కళ్యాణ్ వీరేష్, తలారి వేణులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 4.2 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకుని తదుపరి దర్యాప్తు నిమిత్తం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.ఈ రెండు దాడుల్లో కలిపి మొత్తం 6.7 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు: ఎస్పీ స్నేహ మెహ్రాఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా మాట్లాడుతూ, అమాయక రైతులను మోసం చేస్తూ నిషేధిత నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని రైతులను కోరారు. సమర్థవంతంగా దాడులు నిర్వహించి నిందితులను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కే. అన్వార్ పాషా మరియు వారి బృందాన్ని ఎస్పీ అభినందించారు.

# రాబోయే గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయాతం అవుతుంది

### దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే మే 26**

రాబోయే గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తం అవుతోందని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు.మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసిన భూపాలపల్లి,ములుగు, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి కలెక్టర్లతో కలిసి మెగా విశ్రాంతి భవనంలోసమావేశంనిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి ఆది, అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించినసౌకర్యాలను పీపీటీ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్ల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.సరస్వతి పుష్కరాల సందర్భంగాఎదురైన లోటుపాట్లనుగుర్తించి,గోదావరి పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందుకోసం గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు.పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు,మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, వీఐపీ,వివిఐపిలు పర్యటనలకు ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లాల వారీగా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన సరస్వతి ఆది పుష్కరాల సందర్భంగా పుష్కర ఘాట్ల నిర్మాణం, సరస్వతి విగ్రహం ఏర్పాటు, భక్తుల సౌకర్యార్థం టెంట్ సిటీ, వ్యాపార స్టాళ్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్ స్థలాల నుంచి సరస్వతి ఘాట్ వరకు ఉచిత షటిల్ బస్సులను నడిపినట్లు చెప్పారు.గత ఆది పుష్కరాల రెండో రోజు భక్తులు పెద్ద ఎత్తున వచ్చిన వచ్చిన సందర్భంగా రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన నేపథ్యంలో, ఈసారి సరస్వతి అంత్య పుష్కరాల్లో వన్‌వే ట్రాఫిక్ విధానం అమలు చేయడంతో పాటు అదనపు పార్కింగ్ స్థలాలనుచేసినట్లు వివరించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల గత ఆది పుష్కరాలను విజయవంతంగా నిర్వహించగలిగామని, అదే విధంగా సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను కూడా సమర్థవంతంగా పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేయగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ములుగు, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల కలెక్టర్లు బొర్కడే హేమంత్ సహదేవరావు, కుమార్ దీపక్, కుమార్ దీపక్, సత్య ప్రసాద్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు బుజంగరావు, వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం ఆర్డిఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన ఏపీ పోలీసుల తీరు పై ఏఐవైఎఫ్ ఆగ్రహం

**- ప్రజాస్వామ్య హక్కులపై దాడులు ఆపాలని డిమాండ్**

**- రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని తెలంగాణ పోలీసులకు విజ్ఞప్తి**

**ఉప్పల్, మే 26 (మీడియా టుడే ప్రతినిధి):**

ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు బలగాలు హైదరాబాద్‌కు రావడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో భిన్నాభిప్రాయాలను వ్యక్తపరచడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. అలాంటి హక్కులను అణచివేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం యంత్రాంగాన్ని వినియోగించడం ప్రమాదకర ధోరణి అని విమర్శించారు.విమర్శించే స్వరాలను బెదిరించడం, అరెస్టుల పేరుతో మానసిక ఒత్తిడికి గురిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోకి వచ్చి ఏపీ పోలీసులు వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇలాంటి సందర్భాల్లో తెలంగాణ పోలీసులు రాజ్యాంగబద్ధమైన విధానాలను పాటిస్తూ రాష్ట్ర హక్కులను పరిరక్షించేలా వ్యవహరించాలని కోరారు. స్థానిక పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా, చట్టపరమైన ప్రక్రియలను పూర్తిగా అనుసరిం చకుండా చేపట్టే చర్యలు సమాఖ్య వ్యవస్థ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై వేధింపులను వెంటనే నిలిపివేయాలని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న నిర్బంధ రాజకీయాలకు ముగింపు పలకాలన్నారు.




భిన్నాభిప్రాయాలను దేశద్రోహంగా చిత్రీకరించే ప్రమాదకర రాజకీయాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు.మేధావులు, జర్నలిస్టులు, ప్రజా గొంతుకల భద్రతకు ప్రభుత్వాలు హామీ ఇవ్వాలని, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై జరుగుతున్న దాడులను యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ప్రతిఘటించాలని ఏఐవైఎఫ్ పిలుపునిచ్చింది.

# రైతు భరోసా కు రాం రాం మా రైతు భరోసా నిధులు ఎప్పుడు

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్:**



**మిర్యాలగూడ మే 26 మీడియా టుడే :**

తెలంగాణ రాష్ట్రంలో పంట పెట్టుబడి సాయంగా విడుదల చేసే రైతు భరోసా సాయాన్ని ప్రభుత్వం నేటికి విడుదల చేయకపోవడం పట్ల రైతులు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ పంట పెట్టుబడికి అందించవలసినటువంటి ప్రభుత్వ సాయం పంటలు కోసి నెలరోజులు గడుస్తున్నప్పటికీ కూడా నేటికి రైతుల బ్యాంకు ఖాతాలో నేటికి రైతు భరోసా నిధిలు జమ కాకపోవడంతో రైతులందరూ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు ప్రభుత్వం ఏర్పడినటువంటి నేటి వరకు రైతులను చిన్నచూపు చూడ్డమే కాక రైతులను అణిచివేసే కుట్టలు చేస్తూ ఒకవైపు యూరియా ఆన్లైన్ పద్ధతి ద్వారా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ఎంతో మంది రైతుల ప్రాణాలు సైతం కోల్పోయిన పరిస్థితి. జనవరి ,ఫిబ్రవరి నెలలో అందించే పంట పెట్టుబడి సాయం నేటికీ రైతులకు పూర్తిస్థాయిలో అందకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనతో ఉన్నారు మళ్ళీ జూన్ నెలలో రావలసిన రైతు భరోసా నిధులు ఎప్పటికీ విడుదల చేస్తారు అసలు చేస్తారా చేయరా ? అనే ఆవేదనలో రైతులు ఉన్నారు ఒక పక్క పండిన పంటకు మద్దతు ధర లేదు , మరోవైపు నేటికీ రైతుల ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయలేని పరిస్థితి లో ఈ ప్రభుత్వం ఉంది ఇలా ప్రతి విషయంలో రైతులను హింస కు గురి చేస్తున్న ప్రభుత్వంపై రైతులందరూ త్వరలోనే తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు కాబట్టి ప్రభుత్వం రైతులందరికీ తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని అలాగే పంటకు సరిపడా ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి గంగాధర్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు బోయిన ఉపేందర్, బీసీ యువజన సంఘం నాయకులు రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# వదిలివేసిన 446 వాహనాల వేలానికి మల్కాజిగిరి పోలీసులు సిద్ధం

**- మీ వాహనం ఉందేమో పరిశీలించండి**

**ఆరు నెలల్లో ఆధారాలు చూపితే యజమానులకు అప్పగింత**



**ఉప్పల్, మే 26 (మీడియా టుడే ప్రతినిధి):**
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వీధుల్లో వదిలివేయబడిన మొత్తం 446 వివిధ రకాల నాలుగు చక్రాల, మూడు చక్రాల, ద్విచక్ర వాహనాలను సిటీ ఆర్మ్డ్ రిజర్వు హెడ్క్వార్టర్స్ అంబర్‌పేట్‌లో సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా జమ చేసినట్లు మల్కాజిగిరి పోలీసులు తెలిపారు.ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన నాలుగు చక్రాల, మూడు చక్రాల వాహనాలను ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పూలింగ్ పాయింట్‌లో భద్రపరిచినట్లు వెల్లడించారు.ఈ 446 వాహనాలను మల్కాజిగిరి చట్టంలోని సెక్షన్ 22(1)(ఏ) నుంచి (ఎఫ్), 22(2)(ఏ) నుంచి (బీ), 22(3)తో పాటు హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం 1348-ఎఫ్‌లోని సెక్షన్ 39(బీ), 40, 41 ప్రకారం మల్కాజిగిరి పోలీసుల ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు తెలిపారు.వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను శిమల్కాజిగిరి పోలీస్ అధికారిక ెబ్‌సైట్‌రి(https://www.malkajgiripolice.telangana.gov.in?utm_sourceRchatgpt.com) లో 'సిటిజన్ సర్వీసెస్ -- అబాండెడ్ వెహికల్స్ -- 2026' విభాగంలో పరిశీలించవచ్చని పేర్కొన్నారు.వాహన యజమానులు లేదా హైపోథికేషన్ హక్కుదారులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి ఆరు నెలల లోపు సంబంధిత పత్రాలతో డీసీపీ సీఏఆర్ హెడ్క్వార్టర్స్, మల్కాజిగిరి, అంబర్‌పేట్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. పత్రాల పరిశీలన అనంతరం వాహనాలను యజమానులకు అప్పగిస్తామని తెలిపారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 8008338535, 8712662661 అని ప్రజా సంబంధాల అధికారి వెల్లడించారు.

# కల్వకుర్తి సుభాష్ నగర్ అంగన్వాడి సెంటర్ లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 26**
కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో బాలికలనురక్షిద్దాం. .బాలికలను చదివిద్దాం అనే నినాదంతోనిర్వహించిన అవగాహన కార్యక్రమం గ్రామ ప్రజల్లో చైతన్యాన్ని డిసిపిఓ మధుబాబు మల్లేష్ సిడిపిఓ భాగ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ అలివేలు సుజాత శారద నింపారు.బాలికల భద్రత, విద్యా ప్రాముఖ్యత,బాల్య వివాహాల నిర్మూలన వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అంగన్వాడి అధికారులు అంగన్వాడి కార్యకర్తలు,అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఒక బాలిక చదువుకుంటే కుటుంబమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది. బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయి.ప్రతి తల్లిదండ్రి తమ కుమార్తెల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అంగన్వాడి కార్యకర్తల అలివేలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోమాట్లాడుతూబాల్య వివాహాలకు చెక్ పెట్టాల.బాలికల చదువే కుటుంబ గౌరవం,అమ్మాయి భారం కాదు.భవిష్యత్తుకు బలం అని అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ,,పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా బాలికల చదువుపై నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.బాలికలకు విద్య అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా,బాలల సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.బాలికల చట్టపరమైన హక్కులు,ఆరోగ్య పరిరక్షణ, విద్యా అవకాశాలు,బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై గ్రామ ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు.బాల్య వివాహ నిరోధక చట్టం 2026 ప్రకారంగా బాల్యవివాహాలు, అక్రమదత్తత, శారీరకహింస, బాలికలఅక్రమరవాణా, వీధి బాలలు మొదలైన

# అల్లీపూర్ లో రైతు నేస్తం కార్యక్రమం



**రాయికల్-మీడియా టుడే-మే 26:**
రాయికల్ మండలం అల్లీపూర్ రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ మంతి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైనారు. ప్రస్తుతం వ్యవసాయంలో పంటలు కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చడం వల్ల వాతావరణానికి హాని కలగడంతో పాటు భూసారం తగ్గుతుందని అన్నారు. అవశేషాలు కాల్చకపోతే భూమిలో ఉన్నటువంటి పంటకు మేలు చేసే కొన్ని మిలియన్స్ సూక్ష్మజీవులు బతికి పంటకు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌతమి, ఐపీఓ చైర్మన్ శంకర్, టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, కార్యదర్శి, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల భయం.. గ్రామాల్లో పెరుగుతున్న ఆందోళన

**ఉపాధి పనుల నుంచి ఇంటికి వస్తూ మృత్యువు బారిన రాములమ్మ**

**పెంపుడు కుక్కల యజమానిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల డిమాండ్.**

**యజమాని పరారీ..? గ్రామంలో చర్చనీయాంశమైన కుక్కల దాడి.**

**ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు.. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా విచారణ**





**భద్రాద్రి కొత్తగూడెం/ మీడియా టూడే.**
లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో కుక్కల దాడిలో ఓ మహిళ మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన మారే రాములమ్మ (62) సోమవారం ఉదయం వందరోజుల ఉపాధి హామీ పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా కుక్కల దాడికి గురయ్యారు.కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం కరకపల్లి సన్నీ పెంచుకుంటున్న కుక్కలతో పాటు మరో రెండు వీధి కుక్కలు కలిసి రాములమ్మపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో ఆమె చేతులు, కాళ్లు, ముఖం, తల వెనుక భాగం, వీపు తదితర ప్రాంతాల్లో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు.రాములమ్మ కేకలు విని అక్కడికి చేరుకున్న దాట్ల అశోక్ ఆమెను రక్షించేందుకు ప్రయత్నించగా కుక్కలు అతనిపై కూడా దాడి చేసేందుకు ప్రయత్నించాయని సమాచారం. అనంతరం కర్రతో కుక్కలను తరిమి రాములమ్మను విడిపించినట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆమెను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొద్దిసేపటికే ఆమె మృతి చెందినట్లు వైద్య సిబ్బంది నిర్ధారించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఇప్పటికే రాములమ్మ భర్త మారే బుచ్చయ్య మరణించి ఆరు నెలలు కూడా గడవకముందే ఆమె మృతి చెందడంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ఈ ఘటనపై రాములమ్మ పెద్ద కుమారుడు మారే శ్రీనివాస్ తొలుత వీధి కుక్కల దాడిగా భావించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే గ్రామస్తులు పెంపుడు కుక్కల పాత్ర కూడా ఉందని పేర్కొనడంతో కుక్కల యజమానిగా కరకపల్లి సన్నీ పేరు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది.కుక్కల యజమాని ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంటికి తాళం వేసి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అనంతరం మారే శ్రీనివాస్ మరోసారి పోలీసులను ఆశ్రయించి కుక్కల యజమానిపై, అలాగే వీధి కుక్కల సమస్యను నియంత్రించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన మండల ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసు దర్యాప్తు కొనసాగుతుందని, విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సమాచారం. గ్రామంలో ఈ ఘటన తీవ్ర కలకలం రేపగా, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉప్పల్ పోలీస్ పరిధిలో ఉల్లంఘనలపై కఠిన చర్యలు

**- బహిరంగ మద్యం సేవనం, అర్ధరాత్రి దుకాణాల నిర్వహణపై 32 పెట్టీ కేసులు**

**- ప్రతి కేసుకు రూ.500 చొప్పున జరిమానా వసూలు**



**ఉప్పల్, మే 26 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ పోలీస్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతించిన సమయం దాటిన తర్వాత వ్యాపార సంస్థలను నిర్వహించడం వంటి ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 32 పెట్టీ కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇందులో బహిరంగ మద్యం సేవనానికి సంబంధించి 19 కేసులు, అర్ధరాత్రి వరకు దుకాణాలు నిర్వహించిన ఘటనలపై 13 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.ప్రతి కేసుకు రూ.500 చొప్పున జరిమానా విధించగా, సంబంధిత వ్యక్తులు మొత్తం జరిమానా చెల్లించినట్లు పోలీసులు వెల్లడించారు.

# రాష్ట్రంలో ఫార్మ్ టు హోమ్ విధానం

**వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై కొత్త వ్యూహం - దేవరపల్లి మండలం యడవోలు వద్ద కోకో సిటీ**

**జూలైలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన - పులివెందులలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ పూర్తికి నిధుల మంజూరు**

**కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపు - మత్స్యకారులకు 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు ఆమోదం**

**వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

**అమరావతి, మే 26**
రైతులు పండించిన ఉత్పత్తులు నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా ఫార్మ్ టూ హోమ్ విధానం అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రత్యేకించి కూరగాయలు, పండ్ల ఉత్పత్తులు నేరుగా వినియోగదారుకు చేర్చేలా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సహా తక్కువ వ్యయంతో ఇంటి వద్దకే చేరేలా ఈ కొత్త వ్యూహం ఉపయోగపడుతుందని అన్నారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం వ్యవసాయం, ఇతర అనుబంధ శాఖలు, ప్రాథమిక రంగంలో 6 మిషన్లపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈసారి రాష్ట్రంపై ఎల్ నినో చూపుతున్న ప్రభావాలను అంచనా వేస్తూ ప్రాంతాల వారీగా పంటల సాగు అంచనా జరగాలని, దానికి అనుగుణంగానే చర్యలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పీఎండీఎస్- హాఫ్ మూన్ విధానాల్లో సేద్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్ నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలోని రైతులు నష్ట పోకుండా పంటలకు కనీస మద్దతు ధర లభించేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ విషయంలో కేంద్ర సహకారం కూడా తీసుకుని ఏపీలో చేపడుతున్న ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ సాగుతో విజయవంతమైన రైతుల సేవల్ని కూడా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. కరవు ప్రాంతాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు చోట్ల పశువుల దాణా పండించేలా చూడాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణతో పాటు ఆధునీకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలు చేసి ఏ పంటకు భూములు అనువుగా ఉన్నాయన్నది రైతులకు తెలియచేయాలన్నారు. భూసార పరీక్షలు చేసి వాటి వివరాలను రైతులు పొందేలా ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రకృతి సేద్యం సహా ఎన్ఎంఎన్ఎఫ్ పథకం అమలు కోసం కేంద్రానికి లేఖలు రాయాలని సీఎం నిర్దేశించారు. రైతు బజార్లు, ప్రైవేటు మార్కెట్లలో ప్రకృతి సేద్యం ద్వారా పండిన ఉత్పత్తులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**అరటికి కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం**

కృష్ణా, గోదావరి డెల్టా సహా వివిధ ప్రాంతాల్లో పంటలకు సాగునీటిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. పంట తెగుళ్లను నియంత్రించేలా పురుగుమందుల వినియోగం ఏమేరకు రాష్ట్రంలో తగ్గించగలిగామో అంచనా వేయాలని సీఎం స్పష్టం చేశారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి మైక్రో న్యూట్రియంట్లను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. యుద్ధ ప్రభావం నేపథ్యంలో రసాయన ఎరువుల లభ్యత పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రకృతి సేద్యం వైపుగా రైతుల్ని ప్రోత్సహించాలన్నారు. నేచురల్ ఫార్మింగ్ పై వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు, విద్యార్థులు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు సీఎం నిర్దేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ పై క్లస్టర్ల వారీగా ప్రణాళికలు చేపట్టటంతో పాటు రైతు సాధికార సంస్థ ద్వారా హార్వెస్టర్లు, విత్తన యంత్రాలు, ఇతర పరికరాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫార్మర్ యాప్ ద్వారా అన్ని అంశాలనూ ఇంటిగ్రేట్ చేయాలని డ్రోన్లు, ఫార్మింగ్ యంత్రాల వినియోగం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మార్చేందుకు రూ.40 వేల కోట్లతో పూర్వోదయ పథకం అమలులో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల కనెక్టివిటీ, గోదాములు సహా మౌలిక సదుపాయాల నిర్మాణంతో పాటు రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులతో అభివృద్ధి చేయనున్నట్టు సీఎం వివరించారు. తూర్పుగోదావరి జిల్లా దేవరాపల్లి సమీపంలో యడవోలు వద్ద కోకో సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. జూలై నాటికి మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేయనున్నట్టు సీఎం వెల్లడించారు. పశు దాణాతో పాటు సైలేజ్ ను తక్కువ వ్యయానికే అందుబాటులోకి తేవటంతో పాటు తీవ్ర ఉష్ణోగ్రత కారణంగా పౌల్ట్రీలో కోళ్లు చనిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమలో అరటికి కోల్డ్ స్టోరేజి సౌకర్యం కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**బ్లూ ఎకానమీగా ఆక్వారంగం అభివృద్ధి**

పులివెందులలో సెంట్రల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీని పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి అవసరమైన రూ.3 కోట్లను తక్షణమే విడుదల చేసి కార్యకలాపాలు ప్రారంభించాలని సీఎం నిర్దేశించారు. ఆక్వా జోన్లలో ఆక్వా సాగు చేసే రైతులకు ఇచ్చే విద్యుత్ సబ్సీడీ అంశంపైనా ముఖ్యమంత్రి కీలకమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50 చొప్పున విద్యుత్ విద్యుత్ సబ్సీడి ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన 50 వేల కనెక్షన్లతో పాటు కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న 12,680 ఆక్వా కనెక్షన్లకూ ఈ సబ్సిడీ వర్తింప చేయాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,100 కోట్ల ఇస్తోందని తెలిపారు. కొత్తగా ఇచ్చే కనెక్షన్లకు కూడా రూ.188 కోట్ల అదనపు సబ్సిడీని ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. రాష్ట్రంలో సాగవుతున్న 4 లక్షల ఎకరాలు ఆక్వా జోన్ పరిధిలోకి రావాలని సీఎం స్పష్టం చేశారు. ఆక్వా రంగంలో క్వాలిటీ సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ తీసుకురావాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్లోనూ చేపల పెంపకం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. అలాగే సముద్ర తీరంలో మత్స్యకారులకు 200 మెకనైజ్డ్ బోట్లను అందుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. దీని కోసం రూ.240 కోట్ల మేర వ్యయం అవుతుందని అధికారులు సీఎంకు వివరించారు. బ్లూ ఎకానమీ దిశగా ఆక్వా రంగాన్ని ప్రోత్సహిస్తామని సీఎం స్పష్టం చేశారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103